
# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



8లో.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 27, మార్చి 2025 16 పేజీలు





- ప్రాథమిక పాఠశాలలకు కంప్యూటర్లు
- 50 మంది విద్యార్థులు దాటిన పాఠశాలల్లో అమలు
- ఒక్కొక్క పాఠశాలకు ఐదు కంప్యూటర్లు
- వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు
- జూన్ 1 నాటికి పాఠశాలల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

# సామర్థ్యాల పెంపు లక్ష్యంగా...

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో : నూతన విద్యా విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. మూతపడిన పాఠశాలలను సైతం తెరిపించి మారుమూల గ్రామాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలలను నడిపించాలని పట్టుదలతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. ప్రైవేటు విద్యావిధానానికి మించి ప్రభుత్వ విద్యా విధానము అమలు చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం విద్యా విధానంలో సంస్కరణలను ప్రవేశపెడుతూ అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది. నేటి కంప్యూటర్ యుగంలో ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆన్లైన్ ద్వారా కొనసాగుతున్నాయి.విద్యాశాఖకు సంబంధించి ప్రతి సమాచారం ఆన్లైన్ ద్వారా పొందుతున్నారు. ఒకవైపు విద్యాశాఖ అధికారులు మరోవైపు ఉపాధ్యాయులు విద్యార్థులు క్షణాల్లో ఆన్లైన్ ద్వారా సమాచారాన్ని పొందుతున్నారు.

2 లో..



# పెద్దపులి కలకలం



2లో..

**పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు**

**భయాందోళనలో ప్రజలు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం మరోసారి కలకలం రేపుతున్నది. కొన్ని రోజుల క్రితం ములుగు జిల్లాలో పెద్దపులి సంచరించినట్టు ఆనవాళ్లను గుర్తించిన విషయం అందరికీ తెలిసిందే. తాజాగా మండలంలోని లింగాపూర్ అడవుల్లో పులి పాదముద్రలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. నందిపాడు గొత్తికోయ గూడెంలోని పశువుల కాపరి పులిని చూసినట్టు తెలుపగా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు రంగంలో దిగారు.

# బలవంతపు వసూళ్లు...





2లో..

- ఇంటి పన్ను చెల్లించాలంటూ జబర్దస్త్
- స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న మున్సిపాలిటి
- బజారున పడ్డ గిరిజన కుటుంబం

# భూ భారతి చట్టంతో..రెవెన్యూ శాఖ బలోపేతం

- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం
- 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం
- లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి
- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించాము
- ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



16లో..

# సామర్థ్యాల పెంపు లక్ష్యంగా...

మొదటిపేజీ తరువాయి

దీంతో కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత పెరిగింది. ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు కంప్యూటర్ విద్యను అమలు చేస్తూ విద్యార్థులను ఆకర్షించి విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ విద్యా విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 50 మంది విద్యార్థులు దాటిన ప్రతి పాఠశాలకు ఐదు కంప్యూటర్లను కేటాయించి సామర్థ్యాల పెంపుకు కృషి చేయనున్నారు. జూన్ 1 నాటికి పాఠశాలల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేసి విద్యా బోధన కొనసాగించాలని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఉచితంగా కంప్యూటర్ నేర్చుకునే అవకాశం కలుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపనున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు తల్లిదండ్రులకు కంప్యూటర్ల అమలు విషయమై తెలియజేసి చైతన్యపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి కంప్యూటర్ విద్యను నేర్చుకునే అవకాశం కలుగుతుంది. ఇందులో భాగంగానే ఈనెల 15 నుంచి ప్రయోగాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో ఏక్ స్టెప్పు సంస్థ సహకారంతో కృత్రిమ మేధ(ఏ ఐ) టూల్స్ వినియోగిస్తూ ఇంగ్లీష్, గణితం పాఠాలను విద్యార్థులకు బోధిస్తున్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ ప్రారంభించింది. పాఠశాలల్లో ల్యాబ్స్ ఏర్పాటు చేశారు. మరో అడుగు ముందుకేసి ప్రభుత్వము 202526 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని మరిన్ని పాఠశాలల్లో అమలు చేయాలని నిర్ణయించింది. కంప్యూటర్లు అవసరమైనందున అందజేయనున్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు గణితం సబ్జెక్టుల్లో ఏఐ పాఠ్యాంశాన్ని కూడా చేరుస్తున్నారు. రాష్ట్రంలో 50 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలు 3,500 వరకు ఉన్నాయి. ఆయా పాఠశాలలకు కంప్యూటర్లను సరఫరా చేస్తారు. ఇప్పటికే ల్యాబ్స్ ప్రారంభించిన నేపథ్యంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆయా సబ్జెక్టుల్లో విద్యాబోధన చేయనున్నారు. ఇప్పటికే డిజిటల్ క్లాసులను అమలు చేస్తున్న ప్రభుత్వము ఇకనుంచి కంప్యూటర్స్ ద్వారా కూడా ఆయా సబ్జెక్టుల్లో బోధన చేయనున్నారు. దీంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతాయని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే నేటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకుగాను ప్రభుత్వము విద్యారంగంలో సాంకేతిక పరంగా కూడా పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పాత విధానాలే కాకుండా విద్యాశాఖలో కొత్త విధానాలను సైతం ప్రవేశపెట్టి నేటి విద్యార్థుల అభిరుచులకు ఆకాంక్షలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అమలు చేస్తూ ప్రభుత్వ విద్య తక్కువ ఏమి కాదంటూ నిరూపించుకునే పనిలో ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలోనే వచ్చే విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ల ద్వారా పలు సబ్జెక్టులలో విద్యాబోధన చేసి విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ఇది ఇలా ఉండగా ప్రతి జిల్లాలో వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమాల అమలు విషయమై డీఈవోలు కలెక్టర్లతో సంప్రదించి ఏప్రిల్ 4 నాటికి నివేదిక అందజేయనున్నారు. అనంతరం7,8 తేదీలలో మేధో మధనం చేసి కార్యక్రమాల అమలు ప్రణాళికను నిర్ణయించేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తుంది. సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కంప్యూటర్లను ఏర్పాటు చేసి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో కంప్యూటర్ బోధన చేసే అవకాశం ఉంటుంది.

## పెద్దపులి కలకలం



మొదటిపేజీ తరువాయి

గత కొద్దిరోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తిరుగుతున్న పెద్దపులి అటవీ మార్గన పక్కనే ఉన్న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం అటవీ ప్రాంతం గుండా లింగాపూర్ గ్రామానికి చేరుకొని సమీప అడవులలో తిరుగుతున్నట్లుగా అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో పంట పొలాల్లోకి వెళ్లే రైతులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఒంటరిగా వెళ్లకూడదని, సాయంత్రం త్వరగా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. కాగా, పెద్దపులి సంచారంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే పులిని బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బలవంతపు వసూళ్లు...

భూపాలపల్లి, మార్చి26, ప్రభాతవార్త

నాటి రోజులు నేడు మళ్లీ కనబడుతున్నాయి. దౌర్జన్యాలు మళ్లీ దర్శనమిస్తున్నాయి. సహకరించాల్సిన అధికారగణం జబర్దస్తీలకు పాల్పడుతున్నారు. ప్రజలకు కావల్సిన సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా భూపాలపల్లి మున్సిపాలిటీకి చెందిన ఉద్యోగులు జబర్దస్త్ చేస్తూ ఇంటి పన్నులను వసూలు చేయటం జరుగుతున్నది. స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చాయంటూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గత కొద్ది రోజుల నుండి ఇంటి పన్ను చెల్లించాలంటూ ఉద్యోగులు, సిబ్బంది ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారు. బకాయి పడిన మొత్తాన్ని చెల్లించుటకు కొంత గడువు కావాలని ఉద్యోగులు, సిబ్బందిని ప్రాధేయపడినా లెక్క చేయకుండా ఇంటి ముందు వచ్చి వేధింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంటింటికి నలుగురు అంతా కన్నా ఎక్కువ మంది మున్సిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది ఇంటి పన్ను చెల్లించాలంటూ రావటం ఒక వేళ ఇంటి యజమాని లేకపోవటం, ఇతర ప్రాంతాలకు శుభ, అశుభ కార్యాలకు వెళ్లటం జరిగితే ఇంటి వద్ద ఉన్న వారితో దురుసుగా మాట్లాడటం జరుగుతున్నది. పై అధికారుల ఒత్తిడి ఉందని చెబుతూ తప్పనిసరిగా ఇంటి పన్ను చెల్లించాలని లేని పక్షంలో ఇంటి తలుపులు తీసుకుపోతామని, లేదా నల్ల కనెక్షన్ కట్ చేస్తామని ఇటువంటి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఒక అడుగు ముందుకు వేసిన మున్సిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది గత 15 రోజుల క్రితం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి తండాలో నివసిస్తున్న హునానాయక్ ఇంటి తలుపులను సైతం తీసుకుపోయారు. గిరిజన కుటుంబానికి చెందిన హునానాయక్ గత కొన్నేళ్ల క్రితం ఇతర ప్రాంతం నుండి వలస వచ్చి మేకల కాపరిగా జీవనం సాగిస్తుండగా ఇంటి పన్ను 20 వేలు చెల్లించాలని మున్సిపాలిటీ సిబ్బంది ఒత్తిడి తీసుకురావటంతో అప్పు చేసి రూ.5500 చెల్లించగా మిగతా 15 వేలు సైతం చెల్లించాలనటంతో తన వద్ద లేవని చెప్పగా ఆగ్రహం వ్యక్తం చేసి ఇంటి తలుపులను తీసుకుపోయారు. కొంత సమయం ఇవ్వాలని కోరినప్పటికి బలవంతంగా తలుపులను తీసుకుపోవటం వలన తమ కుటుంబం వీధిన పడిందని హునానాయక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులలో ఇంటి పన్నుల వసూలు కోసం ఉద్యోగులు, సిబ్బంది ప్రతి రోజు తిరుగుతున్నారు. అందులో కొంత మంది మాత్రం ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి దౌర్జన్యంగా మాట్లాడుతూ బెదిరింపులకు గురి చేస్తూ ఇంటి పన్ను చెల్లించాలని డిమాండ్ చేయటం జరుగుతున్నది. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 5.5 కోట్లు బకాయిలు ఉండగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 3 కోట్లకు పైగా బకాయిలు వసూలు కాగా ఇంకా రూ. 2 కోట్లు వసూలు జరగాల్సి ఉంది. ఉన్నతాధికారులు మాత్రం వసూలు త్వరితగతిన చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు వసూలు చేస్తున్న ఉద్యోగులు చెప్పటం గమనార్హం. ఇదిలా ఉండగా బకాయిలు ఎంత ఉన్నాయనే సమాచారం కోసం మున్సిపాలిటీ అధికారులను సంప్రదిస్తే ఎటువంటి సమాచారం ఇవ్వటం లేదు. ఇదిలా ఉండగా వివరణ కోసం కమీషనర్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయటం లేదు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకే

పరకాల మార్చి 26( ప్రభాత వార్త):



ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు . సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని, స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు, సుమారు 6 వేల కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ.4 లక్షల వరకు రాయితీతో రుణం మంజూరు చేయనుందని తెలిపారు. 60 80 శాతం వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఏడాదిలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రేవంత్ రెడ్డి అభివృద్ధితో పాటు అన్ని సంక్షేమ పథకాలు రెండు కళ్లలాగా అమలు చేస్తూ అన్ని ప్రాంతాలను అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నాడన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండటం ఖాయమని పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అస్తవ్యస్తంగా ట్రాఫిక్ రోడ్డుకు అడ్డంగా ఆటోల పార్కింగ్

## రోడ్డుపైనే చిరువ్యాపారుల వ్యాపారాలు

## ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరగడంతో ప్రజలకు ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడంలేదు. పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ యూటర్న్ లు, వ్యతిరేక దిశలో వాహనాలు నడపడం, నిబంధనలను పాటించకపోవడంతో ట్రాఫిక్ కష్టాలు తీవ్రమవుతున్నాయి. దీంతో పాటు పట్టణంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ప్రధాన కూడళ్లతో పాటు రోడ్డుపైనే ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ప్రధానంగా బస్టాండ్ కూడలిలో ఆటోలు పార్కింగ్ చేయడం వల్ల లోపలికి, వెలుపలికి వచ్చే ఆర్టీసీ బస్సులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉరుకుల పరుగుల పోటీ ప్రపంచంలో ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం తిరిగి పనులు ముగించుకొని ఇంటికి చేరుకునే వరకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, వారి వారి పనులలో నిమగ్నమై బిజీబిజీగా రోడ్డుపై వివిధ వాహనాలలో ప్రయాణిస్తుంటారు. పట్టణంలో ప్రధాన కూడలైన బస్టాండ్ చౌరస్తా, మార్కెట్ రోడ్డు వద్ద నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రోడ్డుపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు తమ వ్యాపార సముదాయాలను రోడ్డుపైన ఏర్పాటు చేసుకోవడం వల్ల కూడా వాహనదారులకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. ఈ ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకొని వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు. ముఖ్యంగా రోడ్డుపై చిరు వ్యాపారులు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి రోడ్డుపై అస్తవ్యస్తంగా ఆటోలు పార్కింగ్ చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఒకే దేశం,ఒకే ఎన్నిక దేశ ప్రజలకు మేలు



శాయంపేట, మార్చి 26, (ప్రభాతవార్త)

ఒకే దేశం ఒకే ఎన్నికలు జరగడం వల్ల దేశ ప్రజలకు మేలు జరుగుతుందని అది బిజెపి పార్టీ తోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై సమావేశమయ్యారు

## మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

*మరిపెడ,మార్చి26,ప్రభాతవార్త:*



వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడుపరాదని అలా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరిపెడ ఎస్సై గండ్రాతి సంతోష్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై సాయిబాబా గుడి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా మోటార్ వాహణ చట్టాన్ని అతిక్రమించి వాహనాలను నడుపుడుతున్న వ్యక్తులతో పాటు సరైన దృవపత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్‌లు విదించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబందించిన పత్రాలను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని అన్నారు. పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని, వాహన చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

### -గార్ల,బయ్యారం సిఐ రవికుమార్

*బయ్యారం,మార్చి26,ప్రభాతవార్త:*



బయ్యారం మండలానికి చెందిన వ్యక్తి గంజాయి సేవిస్తున్నాడనే సమాచారం మేరకు బయ్యారం ఎస్సై సిబ్బందితో అతని ఇంటికి వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకొని ఇద్దరు పంచుల సమక్షంలో ఇంటిగ్రేటెడ్ ఈ జెడ్ యూరిన్ టెస్ చేయగా పాజిటివ్ రావడంతో అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతడు హైద్రాబాద్‌లో కాలేజీలో చదువుకుంటున్న సమయంలో గంజాయికి అలవాటు పడి కాలేజి మానేసి బయ్యారం వచ్చి మహబూబాబాద్‌లో గుర్తుతెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి సేవిస్తున్నట్లు నేరం ఒప్పుకున్నాడన్నారు. బయ్యారం ఎస్సై పిర్యాదు మేరకు సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గార్ల,బయ్యారం చుట్టుప్రక్కల పరిధిలో ఎవరైనా గంజాయి సేవించినా, కొనుగోలు, అమ్మకాలు చేసినా తమకు సమాచారం ఇవ్వాలని గంజాయి టెస్ట్ కిట్ ద్వారా టెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ద్విచక్ర వాహనం నడుపుతూ జారిపడి బాలుడి మృతి

*పాలకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త :*




ద్విచక్ర వాహనం నడుపుతూ ఓ బాలుడు జారిపడి మృతి చెందిన సంఘటన పాలకుర్తి మండలం కొండాపురంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రమేష్ మైనర్ కుమారుడు ద్విచక్ర వాహనంపై వెళ్తు ఈ క్రమంలో బైక్‌ను అతివేగంతో నడపడంతో జారిపడడంతో బాలుడు కిందపడి తీవ్ర గాయాలు కాగా స్థానికులు, కుటుంబ సభ్యులు పాలకుర్తి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి అనంతరం మెరుగైన వైద్యం కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఎస్సై పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా భక్తాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు

*తరిగొప్పుల మార్చి 26 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. అర్చకులు బృంగిమటం పరమేశ్వరయ్య, సిద్ధాంతి మఠం సదా నిరంజన్ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, ఆదిత్య ఆది నవగ్రహ మండపారాధన, ధ్వజారోహణం, అభిషేకం, హోమం, పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ కార్యనిర్వహక కమిటీ నిర్వహణలో అన్నదాన ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పండగ కనకయ్య, సుంకరి యాదగిరి కౌడ మల్లికార్జున్, జీడిగం బిక్షపతి, నాగ బండి బలరాములు, నడిగోటు స్వామి, కలువ రాజు, గాడి రాజు, ఎండబట్ల రవి,తీగల వినేశ్, మెర్గోజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నేతలకు నివాళులర్పించిన ఇందిర

*రఘునాథపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్‌రెడ్డి తండ్రి లింగాల నరసింహరెడ్డి, జోగారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర బుధవారం వారి స్వగ్రామం ఇబ్రహింపురంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లింగాల నరసింహరెడ్డి, జోగారెడ్డిల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబాలకు ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల, గ్రామాలాల ముఖ్య నాయకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలంటూ అవగాహన కార్యక్రమం

*చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త*

పర్యావరణానికి ఆటంకం కలిగించే ప్లాస్టిక్ వస్తువులను నిషేదించాలంటూ స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బుదవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామంలో పంచాయతీ సిబ్బందితో కలిసి వాలంటీర్లు ఇల్లిల్లు సందర్శించారు. వాడవాడన తిరుగుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ నినాదాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎలాంటి ప్రమాదాలు వస్తున్నాయో వారికి అవగాహన కల్పించారు. అలాగే ప్లాస్టిక్ వస్తువులకు బదులు ఈకోఫ్రెండ్లీ పేపర్ బ్యాగులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే.రహీమ్‌పాషా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సందీప్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన అధికారులు

*చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త*



చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులాన్ని మండల స్థాయి అధికారులు బుదవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు గురుకులానికి చేరుకున్నారు. తరగతి గదులు వంటశాలతో పాటు పలు గదులను గురుకులం పరిసర ప్రాంతాలను వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం మెను ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతే ముఖ్యమన్నారు. అలాగే పరిశుభ్రత పాటించి ఆదర్శంగా నిలువాలన్నారు. గురుకులంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా పదో తరగతి వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించి జిల్లాలో గురుకులాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, ఎంఈవో సరళ, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు వంద శాతం టీకాలను వెయించేలా చేయాలి

*దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త*

చిన్నపిల్లలకు టీకాలు వేయించడం వల్ల ప్రాణాంతకమైన వ్యాదుల నుండి రక్షించుకోవచ్చని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, మందపల్లి, పల్లె దావఖానను బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా చిన్నపిల్లలకు వేసే టీకాల బాక్సును పరిశీలించారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. టీకాలు వేయిస్తే చిన్నపిల్లలకు ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. టీకాలు చిన్నపిల్లలకు ఎలా వేస్తున్నారో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి టీకాలపై అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది తప్పకుండా సమయ పాలన పాటించాలన్నారు. వేసవిలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించాలన్నారు. ఉపకేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో విద్యాసాగర్‌రెడ్డి, డా.పృథ్విరాజ్, వనమాల, హెచ్ఈవి సంధ్యారాణి, ఏఎన్ఎంలు, బుజ్జమ్మ, విజయలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

*మహాదేవపూర్, మార్చి 26, (ప్రభాతవార్త)*

మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎల్. విజయలక్ష్మి గ్ర అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఇట్టి సమీక్షా సమావేశంలో వేసవికాలంలో త్రాగునీటి సమస్య ఏర్పడకుండా రాబోయే మూడు నెలలపాటు నిరంతరాయముగా త్రాగు నీటి సరఫరా చేయాలని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో లేబర్ బడ్జెట్ అప్రూవ్ చేసిన పని దినాల మేరకు టార్గెట్ ప్రకారము అన్ని గ్రామపంచాయతీలో కూలీలకు ఉపాధి కల్పించి మార్చి 31 లోగా నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినారు. అంతేకాకుండా కూలీలు దినసరి వేతనము 300 లభించేటట్లు మెట్లు, ఫీల్డ్



అసిస్టెంట్లు ముందస్తుగా కొలతలు నిర్దేశించి కొలతల ప్రకారం పని చేయించాలని సూచించినారు. అంతేకాకుండా ప్రస్తుతము వేసవికాలం ప్రారంభమై ఎండలు తీవ్రత ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు పని ప్రదేశంలో కూలీలకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మరియు ఎండ తీవ్రతకు ఎవరైనా అస్వస్థతకు గురైనచో కూలీలకు అందించుటకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా ఆరోగ్య శాఖ నుండి గైకొని అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించినారు.నూతన రేషన్ కార్డుల కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను సంబంధించిన సర్వే ఈనెల ఆఖరు లోపు మొబైల్ యాప్ ద్వారా పూర్తి చేయవలెను.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హుల జాబితాను మరల ఒకసారి సరిచూసుకోవాలి. మెట్ పల్లి, మహాదేవపూర్ , కాళేశ్వరం, అంబట్ పల్లి గ్రామపంచాయతీలలో ఎల్ఆర్ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెలాఖరులోగా రుసుము చెల్లించినచో 25!! రాయితీ అమలు జరుగుతున్నదని, దరఖాస్తుదారులకు ఇట్టి విషయం తెలియపరిచి రుసుము చెల్లించేటట్లుగా అవగాహన కల్పించాలి. గ్రామపంచాయతీలలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఈ నెల ఆఖరు లోగా హౌస్ టాక్స్ కలెక్షన్ 100!! పూర్తిచేయాలని మరియు గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ కార్యక్రమాలు అన్ని క్రమము తప్పకుండా చేపట్టాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించినారు. ఇట్టి సమీక్ష సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి మరియు మహాదేవపూర్ మండల ప్రత్యేక అధికారి ఎం. వీరభద్రయ్య, ఎంపీడీవో కే. వెంకటేశ్వర్లు, తాసిల్దార్ ప్రహ్లాద రాథోడ్, ఎంపిఒ ఏ. ప్రసాద్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షలో ప్రతిభ కనబరిచిన గోల్కొండ రిత్విక్

*మహాదేవపూర్, మార్చి 26, (ప్రభాతవార్త)*



నవోదయ పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరంకు ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను ఇటీవల విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాలలో విద్యార్థి గోల్కొండ రిత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి గోల్కొండ రిత్విక్ చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తారని, అదే కాకుండా చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ చూపిస్తూ నవోదయ పరీక్ష ఫలితాల్లో ఎంపిక కావడం పట్ల రిత్విక్ ను పలువురు అభినందిస్తున్నారు.

## ప్రారంభమైన మినీ మేడారం జాతర

*కాటారం, మార్చి 26, (ప్రభాతవార్త)*



కాటారం మండలం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రఘుపల్లి శివారులో మైలమ్మ చెలుకల్లో 40 సంవత్సరాల క్రితం వెలిసిన ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం అయినా వన దేవతలు సమ్మక్క సారక్క ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరను బీజేపీ పెద్దపల్లి కాంటెస్టెడ్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మొదటి రోజు మేడారం నుండి వచ్చిన పూజారాలు సిధాబోయిన లక్ష్మణ్ రావు, చందా హన్మంత్ రావు ఆలయ పూజారులు జంబూల పోచయ్య, పెరుమాండ్ల లచ్చయ్య ఆధ్వర్యంలో మొదటి రోజు గద్దె పైకి సారక్క దేవతను తీసుకోని వచ్చి, ఆడపడుచులు అందరు పసుపు



కుంకుమలతో కొబ్బరికాయలు కొట్టి పూజలను ప్రారంభించారు. నేడు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు రేపు సమ్మక్క తల్లిని గద్దె పైకి తీసుకోని వచ్చి రేపు అంగరంగ వైభవంగా ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోమాసే శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు గంట అంకయ్య, భూత్ అధ్యక్షులు బొమ్మేళ్ల లింగయ్య, నేతకానీ భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, నేతకానీ సంఘం స్టేట్ యూత్ ప్రసిడెంట్ గజ్జె రాజ్ కుమార్, నేతకానీ సంగం జిల్లా యువ నాయకులు గోమాసే విక్రమ్, బీజేపీ నాయకులు గంట బాపు, బొమ్మేళ్ల శ్రీకాంత్, సుధాకర్, మహిళలు సమ్మక్క, గంట మోహన్, గోమాస నగేష్, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మహాముత్తారం ఎంపీడీవో శ్రీనివాసరావు

*మహాముత్తారం, మార్చి 26, (ప్రభాతవార్తా)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని అన్ని కులాల వారికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మహ ముత్తారం ఎంపీడీవో శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం పట్ల అర్హులైన అభ్యర్థులు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నవారు మహాముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆన్లైన్ దరఖాస్తు పత్రం ఆధార్ కార్డు పాన్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం పాస్ ఫోటోలు మూడు లతో 3సెట్స్ సమర్పించాలని ఎంపిడిఓ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహాముత్తారం, మార్చి 24, (ప్రభాతవార్త)*

మహాముత్తారం ఉపకేంద్రం పరిధిలోని విద్యుత్ ఫీడర్లలో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ మహాముత్తారం ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ముందు ఉన్న వేసవికాలంలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి చేస్తున్న ఈ పనుల కొరకు విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటు

### మరణ అనుమానాలను విచారణ చేపట్టి న్యాయం చేయాలి

*కాటారం, మార్చి 26, (ప్రభాతవార్త)*



కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పాస్టర్లు మరియు క్రైస్తవ విశ్వాసులు కలిసి ఇటీవల అనుమానాస్పద రీతిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాలకి నివాళిగా గారేపల్లి అంబేద్కర్ చౌక్ వద్ద క్యాండిల్ లైట్ ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పాస్టర్లు మరియు క్రైస్తవులు పాల్గొన్నారు. కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ మార్క్స్ మాట్లాడుతూ.. పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటని చెప్పారు. వారి మరణం చుట్టూ ఉన్న అనుమానాలను ప్రభుత్వం వారు వెంటనే విచారణ చేసి, దీని వెనుక ఎవరైనా సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా ఉంటే వారిని కఠినంగా శిక్షించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్, బన్సిలాల్, ప్రకాష్, ఐజాక్, జీవరత్నం, దానియేలు, కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సబ్ డివిజన్ ఇన్చార్జి ప్రభుదాస్ సుందిళ్ళ, మరియు 5 మండలాల పాస్టర్ల కమిటీ అధ్యక్షులు,సంఘ పెద్దలు,యూత్ పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం కెనాల్ పనుల పరిశీలన

*కాటారం, మార్చి 26, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామ సమీపంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కెనాల్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గురువారం ఇట్టి పనులు ముమ్మరంగా

## మండల పరిషత్‌లో సమీక్ష సమావేశం

*కాటారం, మార్చి 26, (ప్రభాతవార్త)*




కాటారం మండల ప్రజా పరిషత్ నందు సమీక్ష సమావేశంను బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామాలలో మంచినీటి సమస్యపై చర్చ, ఉపాధి హామీ పనుల ప్రగతి, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి, ఎల్ఆర్ఎస్ ఓపెన్ ప్లాట్స్ మరియు ఇంటి పన్ను ల చెల్లింపు పై సమీక్ష, సివిల్ సప్లై కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన, రాజీవ్ యువ వికాసం పథకం అమలు పై చర్చించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ ఎ. నాగరాజు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (హౌసింగ్), ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో పిల్లి వీరస్వామి, ఏఈ మిషన్ భగీరథ, పంచాయితీ కార్యదర్శులు , సిబ్బంది , ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## నవోదయలో సత్తా చాటిన విశ్వ దీప్తి

### అభినందించిన కరస్పాండెంట్ ఎంకే సుదర్శన్

*మల్హర్ రావు, మార్చి 26, (ప్రభాతవార్త)*




మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల విశ్వ దీప్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నవోదయ పరీక్షలో అడ్మిషన్ పొంది సత్తా చాటారు. ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ఫలితాలలో డి. శరణ్య మరియు జి.సాయి మణి దీపిక లు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఎంకే సుదర్శన్ తెలిపారు. ఇద్దరు విద్యార్థులు నర్సరీ నుండి 5వ తరగతి వరకు తమ పాఠశాలలో చదువుకొని నవోదయలో సీటు సాధించడం సంతోషంగా ఉందని పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మేరీ వర్గీస్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలిపారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

**పరకాల మార్చి 26( ప్రభాత వార్త)** బిజెపి దుర్మార్గపు పాలన నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాంపరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జై బాపు,జై భీం,జై సంవిధన్ అనే కార్యక్రమాన్ని బుధవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోపరకాల పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాటా ్లడుతూ, ఇటీవల సమాజంలో కొన్ని శక్తులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తు, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నాయని అన్నారు. శాంతి అహింసలను బోధించిన మహాత్ముని స్ఫూర్తితో, అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవాలని కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచే విధంగా పార్లమెంట్లో మాట్లాడడం బాధాకరమన్నారు .భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాహుల్ గాంధీ యాత్రతో దేశాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ముందు చూపుతో ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. పాదయాత్ర క్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పట్టణంలో వాడవాడల పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లి భారత రాజ్యాంగాన్ని



కాపాడాలని బిజెపి నిరంకుశ పాలన ఎండ కట్టడానికి వారి దుర్మార్గపు చర్యలను ప్రజలకు వివరిస్తామని ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు బిజెపి నిరంకుశ పాలన వివరిస్తామ అని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,సమన్వయకమిటి సభ్యులు సోదా రామకృష్ణ , చిన్నాల గొనాద్,మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి, బుర్ర రాజమోళి,రంజాన్ అలీ,పోరండ్ల వేణుగోపాల్,పసుల రమేష్, పోరండ్ల సంతోష్,మార్క రఘుపతి,మడికొండ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని,పబ్బ శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, ఒంటెరు శ్రవణ్,నల్లెళ్ల అనిల్ , బొమ్మ కంటి చంద్రమోళి, నాగరాజు, దార్న వేణుగోపాల్, దుప్పటి సాంబశివుడు, బండారి కృష్ణ,ఎల్దండి సురేష్,గడ్డం శివ,ఆలేటి రాజు, కుమరమ్మ లలిత ఆయా వార్డుల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# స్త్రీలకు పోషక ఆహారం ఎంతో ముఖ్యం డాక్టర్ కే అనసూయ



**ప్రభాత వార్త హనుమకొండ (విద్యా విభాగం) మార్చి 26:** స్థానిక పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) వడ్డేపల్లి లో అనువర్తిత పోషణ విభాగం, జంతు శాస్త్ర విభాగం మరియు హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు ఆహార కల్తీ వర్క్ షాప్, పోస్టర్ ప్రజెంటేషన్ మరియు ఫుడ్ స్టాల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .చంద్రమోళి మాట్లాడుతూ పిల్లలు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, జంక్ ఫుడ్ తినొద్దని విద్యార్థినులకు సూచించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ కే .అనసూయ ఆయుర్వేదిక్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్త్రీలకు పోషక ఆహారం ఎంతో ముఖ్యమని, కాలానుగుణంగా వచ్చే వ్యాధులను తట్టుకోవడానికి ఆయుర్వేదం పరంగా ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. డాక్టర్. విజయ గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఏ పదార్థాలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి, పోషక విలువలతో కూడుకున్న ఆహారంతో పాటు పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని మాట్లాడుతూ సూర్య నమస్కారాల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, పోషకాహారం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అప్లైడ్ న్యూట్రిషన్ విభాగాధిపతి బి. సంతోష్ కుమారి, హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్. సుభాషిని, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ , డాక్టర్ లకన్ సింగ్, డాక్టర్ కల్పన మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు

**డాక్టర్ కడియం కావ్య**

**దేశవ్యాప్తంగా సహకార రంగ విస్తరణకు శాటిలైట్ క్యాంపస్ లు అవసరం**

**సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలి.**

**తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలి.**

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చి 26 :*

సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించ దానికి నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు పై బుధవారం ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని సూచించారు. లోక్‌సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశాకిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందని, వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని జాగ్రత్తగా



పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు. గుజరాత్‌లోని ఆనంద్‌లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ, పరిశోధనకు ఊతమిస్తుందని, అయితే "వరంగల్ రైతులకు ఇది అందుబాటులో ఉంటుందా?" అని ఎంపీ ప్రశ్నించారు. ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ, గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో కూడా శాటిలైట్ క్యాంపస్‌లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక, 50!! గ్రామీణ కార్మికులకు శిక్షణ, 10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని డా. కావ్య కోరారు. "వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది". ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమానత్వ దీపస్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలి " అని పేర్కొన్నారు. సహకార లభ్యత, సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతంగా రూపొందించాలని సభను కోరారు. "గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోంది, తెలంగాణ ఎదురుచూస్తోంది" అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

# డిపో మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సభ్యులు

*మార్చి 26, ప్రభాతవార్త బాలసముద్రం :*



టి జి ఎస్ ఆర్ టి సి వరంగల్ వన్ డిపో మేనేజర్ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. అర్పితను డిపో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్ అర్పిత మాట్లాడుతూ డిపో అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డిపోను మరింత అభివృద్ధి పదంలో నడిపించడానికి తమ వంతు సహాయా సహ కారాలు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ కమిటీ అండగా ఉంటుంది అని డిపో మేనేజర్ కి విన్నవించారు . ఈ కార్యక్రమంలో జోనల్ కమిటీ నాయ కులు గడ్డం తిరుపతి, బట్టు స్వామి, బరుపట్ల రాజు, డిపో అధ్యక్షులు మొగిలి, డిపాకార్యదర్శి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ భద్రయ్య,గ్యారేజ్ సెక్రటరీ కొమురయ్య,ఎల్ హేమోజి,కరుణాకర్, బాబు,ఆయిల్ డీసీ అనిత,సెక్యూరిటీ హెడగార్డ్ కవిరాజు, బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర పరికరాలకై దరఖాస్తులు చేసుకోండి.

**వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున.**



**శాయంపేట, మార్చి 26,( ప్రభాతవార్త)** వ్యవసాయ యాంత్రీకరణ పథకం ( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ ) క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలకై ఈ ఆర్థిక సంవత్సరం 202425 కు గాను మహిళా ఎస్సి, ఎస్టి మరియు జనరల్ రైతుల నుండి (50 !! సబ్సిడీ పై ) దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు గంగా జమున మాట్లాడుతూ ఈ పథకం క్రింద మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్ 5, తైవాన్ స్ప్రేయర్స్ 5, రోటవేటర్స్ 2, కల్టివేటర్స్ 3,ఎరువులు,విత్తనాలు వేసుకునే యంత్రం 1, పవర్ టిల్లర్1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 1, బండ్ ఫార్మర్ 1, వరి గడ్డి చుట్టే యంత్రం 1, డ్రోన్ 1, ట్రాక్టర్ 1 రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందని వెల్లడించారు. ఆసక్తి కలిగిన రైతులు ఎస్సీ,ఎస్టి జనరల్ మహిళా రైతులు దరఖాస్తు తో పాటుగా, కొత్తగా జారీచేసిన పట్టాదార్ పాస్ పుస్తకం కాపీ, ఆధార్ కార్డు కాపీ కుల ధ్రువీకరణ పత్రం, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకై రిజిస్ట్రేషన్ పేపర్స్ తో ఫోటో అతికించిన దరఖాస్తును మండల వ్యవసాయ కార్యాలయంలో ఈనెల 29 లోగా దరఖాస్తులు అందజేయవలసిందిగా కోరారు.

# విద్యరంగ సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్.**




**శాయంపేట, మార్చి 26, (ప్రభాతవార్త)** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న ఇప్పటివరకు విద్యారంగ సమస్యలను రాష్ట్ర సిఎం పట్టించుకోవడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. విద్య రంగానికి అతి తక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిచ్చే విధంగా రాష్ట్ర పాలన ఉందన్నారు. రాష్ట్రంలో 7,200 కోట్ల స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలి కోరారు.విద్యాశాఖకు వెంటనే విద్యశాఖ మంత్రిని కేటాయించి విద్య సంస్థల్లో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాల ను కల్పించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు,ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, సాయి కుమార్, అఖిల్, కన్నారావు, సన్నీ,శశాంక్, మంద అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ

**పార్టీ సిద్ధాంతాలు వేరైనా, జాతి సిద్ధాంతం కోసం పని చేయాలి.**
**అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు.**
**బండి రాజు ముదిరాజ్ మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు.**

**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో.... ఉగాది పర్వదిన నూతన సంవత్సరం సందర్భంగా... మెపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెపా ములుగు జిల్లా అధ్యక్ష , గౌరవ అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ విచ్చేసి మెపా వార్షిక క్యాలెండర్ ఖిను ఆవిష్క రించారు. అనంతరం జాతినుద్దేశించి కిషన్, రాజు సంయుక్తంగా మాట్లాడుతూ మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశానుసారం..... ముదిరాజ్ మహానీయులను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను కొనసాగించాలని, మేమెంతో మాకు అంత అంటూ ఐక్య నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రం లో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పార్టీ సిద్ధాంతాల కంటే, జాతి సిద్ధాంతం, జాతి రిజర్వేషన్, రాజ్యాధికారం కోసం ఏకతాటిపైకి రావాలని, పార్టీలు వేరైనా ముదిరాజ్ ల జెండా, ఎజెండా ఒకటే కావాలని పిలుపు నిచ్చారు. వివిధ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులను కించపరిచే వాఖ్యలు అగ్రకులాలు చేసినచో జాతి బిడ్డలందరూ ఖండించాలని అన్నారు.



మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతి బిడ్డల శ్రేయస్సు ఖియే మెపా ధ్యేయమని, విద్యా, ఉద్యోగ, సాధికారత కోసం మెపా ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఐక్యంగా కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజయ్య ముదిరాజ్, జొజ్జ సిద్దార్థ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, నూనె అశోక్ ముదిరాజ్, పల్లెబోయిన రఘు ముదిరాజ్, వెంగళ గణేష్ ముదిరాజ్, బుస్స కుమార్ ముదిరాజ్, వెంగళ రాజు కుమార్ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో రోడ్డు నిర్మాణంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఫిర్యాదు

<u>*వెంకటాపురం అర్బన్ మార్చి 26, ప్రభాతవార్త :*</u>
ఇప్పగూడెం గోదావరి నదిలో దాచేపల్లి సూర్య కుమారి, దూడ సుదర్శన్ రెడ్డి సంయుక్తంగా అక్రమంగా కంకరతో రోడ్డు నిర్మాణం నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి హరిప్రసాద్ ను కోరడమైనది బుధవారం నాడు అది అధికార పర్యటనకు వచ్చిన వారిని ఆలుబాక రీచ్ దగ్గర కలుసు కొని మాట్లాడడం జరిగింది గత నెల రోజులుగా ఇప్పగూడెం( జెడ్ ) సర్వే నెంబర్లు 25,26,27 సంబంధించిన వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా సహజ వనరులైన కంకరను గోదావరిలో సుమారు నాలుగు కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి లక్షలాది క్యూబిక్ మీటర్ల కంకర ను ప్రభుత్వ భూములు నుండి తరలించిన మైనింగ్ శాఖ పట్టించు కోలేదని ఆరోపించారు ప్రజావాణిలో జిల్లా మైనింగ్ అధికారి దృష్టికి తీసుకు



వెళ్లినప్పటికీ ఇంతవరకు చర్యలకు పూనుకోలేదని విమర్శించారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కంకరను వినియోగించిన వారిపై 1+5 తో పెనాల్టీ వేయాలని ఆయన అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో రామ చంద్రాపురం గ్రామస్తులు గొంది రమణయ్య, కుంజా ముత్తయ్య, సుభద్ర, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు...

<u>*వెంకటాపూర్, మార్చి 26, ప్రభాతవార్త*</u>



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని తహశీల్దార్ గిరిబాబుఅన్నారు. మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూపవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఇస్మాయిల్, కరీము, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టులో భాగంగా ఎర్రబెల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది

<u>*వేలేరు మార్చ్ 26 ప్రభాతవార్త.*</u>



ఈరోజు వేలేరు మండల కేంద్రంలో ఎర్రబెల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణలో భాగంగా ఎవరెవరు ఎంత భూమిని కోల్పోవాల్సి వస్తుందో రైతులకు విన్నవించడం జరిగింది ఎర్రబెల్లి గ్రామ 20 ఎకరాల భూమి సేకరించడం జరిగింది. ఈ సేకరణ జరిగిన తర్వాత రైతులు వారి యొక్క అభిప్రాయాలను వెలుబుచ్చారు ఏ రైతులయితే భూములను కోల్పోతున్నారు వారికి గవర్నమెంట్ తరఫునుంచి భూమి కావాలని కోరారు. మాకు గవర్నమెంట్ నుంచి సెక్యూరిటీ కావాలి అని కోరారు. మా ఊరుకు ఇరిగేషన్ వాటర్ రావాలి అని చెప్పి కోరారు. ఈ సభలో అనుమకొండ జిల్లా ఆర్డీవో రమేష్ రాథోడ్, వేలేరు మండల ఎమ్మార్వో కోమి, భీమదేవరపల్లి ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఆర్ ఐ సురేందర్ మరియు వేలేరు మండల ఎస్సై సురేష్ గారు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క కుమారుడు

**మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య**



**మ్యులుగు, మార్చి 26, ప్రభాతవార్త :** ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన దేవరనేని రాధమ్మ అనారోగ్య కారణంగా బుధవారం మరణించడం జరిగింది. రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్ రావు ,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వికాస తరంగణి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

**పరకాల మార్చి 26 (ప్రభాత వార్త)** పరకాల పట్టణంలోని పశువుల ఆసుపత్రి లో వికాస తరంగణి ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస తరంగణి ఉపాధ్యక్షుడు రిటైర్డ్ పశుసంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ అధికారుల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందిస్తామని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ మేరకు 60 పశువులకు వైద్యం అందించినట్లుచెప్పారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. విజయ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, డాక్టర్ పి శ్రీనివాస్ సహాయ సంచాలకులు, సిహెచ్ వెంకటేష్ కమిషనర్, డాక్టర్ బి వినయ్, డాక్టర్ శ్రీరామ్ పశువైద్యాధికారులు, ఎంపీడీవో, పెద్ది ఆంజనేయులు రవీందర్ నాథ్, కల్పన, రాంబాయి లాల్ సింగ్, రమేష్, కుమార్ పశు వైద్య సిబ్బంది,కుమారస్వామి, కిషోర్, కోటి, రవి పశువుల మందుల షాపుల యజమానులు , వికాస తరంగిణి సభ్యులు దయాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

## ఒకే దేశం... ఓకే ఎన్నికతోనే అభివృద్ధి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్**

పరకాల మార్చి 26 (ప్రభాత వార్త)ఒకే దేశం ఒకే ఎన్నికతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందన్నారు. అందుకే నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్ గా, హోమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందని అన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చు అని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్దాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల

ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని బిజెపి ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలి.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని బిజెపి ప్రతీ కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని,బుధవారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోవహార్ లాల్ అన్నారు.భారతీయ జనతా పార్టీ కార్యశాల నిర్వహణ కోసం గోవిందరావుపేట మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు మార్క సతీష్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్ హాజరయ్యారు. కార్యకర్తలను ద్దేశించి జవహర్ లాల్ మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దేశ ప్రజల, దేశ ఆర్థిక, ప్రజల అభివృద్ధిని కాంక్షి స్తూ దేశం మొత్తం మీద ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే సమయం తో పాటు, డబ్బు కూడా ఆదా అవుతుందని, తద్వారా అనంతర కాలం మొత్తం అభివృద్ధి పైన దృష్టి పెట్టి ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుంది అని, ఆలోచన చేయటం జరిగింది అని తెలిపారు.కానీ మోడీ చేసె ప్రతి పనిని గుడ్డిగా వ్యతిరేకించే ప్రతిపక్షాలు ఒకే దేశం ఒకే ఎన్నిక ను కూడా గుడ్డిగా వ్యతిరేకిస్తూన్నారని తెలిపారుదేశ ప్రజలు మాత్రం మంచి పనులను ఎప్పుడూ స్వాగతిస్తూనే ఉన్నారని, ప్రజలకి అర్థం అయ్యేలా చేయటం ముఖ్యమని అందుకే కార్యకర్తలు పాల్గొన్నారు అందరూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అర్థం చేసుకుని ప్రజలకు అర్థం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రా చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవిందర్ రెడ్డి, జినుకల క్రిష్ణాకర్ రావు, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందా జ్యోతి, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమ మండల కన్వీనర్ పసుల బాబురావు, కో కన్వీనర్ వలుపదాసు రవి శంకర్, మేరుగు సత్య నారాయణ, కర్ర సాంబశివ రెడ్డి, రాజన్న నాయక్, యార్లగడ్డ నాగేశ్వరరావు, శిబూ శోరెన్ (మంజ్యా నాయక్), బొల్లాపల్లి మురళి, భైరి అశోక్, ఆకుల రవిందర్, వంగాల సోమిరెడ్డి, బిల్లం క్రిష్ణ మోహన్, క్రిష్ణ కిషోర్, బండి వేణు, ఆకుల రవిందర్, కాక సమ్మయ్య, రవి రెడ్డి , తది తరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో ముమ్మరగా పోలీస్ ల తనిఖీలు.

డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి.

ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం

యువత మత్తుకు బానిస కావద్దు

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష యం.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు.

పసర ఎస్ ఐ అచ్చు. కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పసర సిఐ గద్ద.రవీందర్ సూచనల మేరకు, ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష యంగా బుధవారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు , చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉప యోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ గారి ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష యంగా పోలీసుల ముఖ్య లక్ష యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ముత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసు కోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పసర ఎస్ ఐ అచ్చు. కమలాకర్ తెలిపినారు

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి,



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి26)** యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, అప్పుడె ఆదర్సంగా నిలుస్తారని దనసరిసూర్య అన్నారు. మండలంలోని అంకంపెల్లిలో ముడురోజుల పాటు యువజన వాలీబాల్ క్రిడొత్స వాలు జరిగాయి. బుధవారం ముగింపు క్రీడలకు ముఖ్య అతితిగా సీతక్క కుమారుడు రాష్టకాంగ్రెసు నాయకుడు సూర్యహజరయ్యారు బుధవారం అనగా ఈరోజున తాడ్వాయి మండలం , ఆంకంపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరై క్రీడలను ప్రారంభించిన యువ నాయకుడు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క తనయుడు ధనసరి సూర్య మాట్లాడారు. అనంతరం వాలీబాల్ క్రీడల్లో గెలుపొందినవారికి మొదటి బహుమతిగా 10,016 / అక్షరాల పదివేల నూట పదహారు రూపాయలు అందజేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య గారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు దక్కుతుందని , అదేవిదంగా నిత్యం క్రీడల్లో సాధన చేస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని,విద్యార్థులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటెల్ , బ్లాకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి, పల్నాటి సత్యం, ముక్తి రామస్వామి , మాజీ ఎంపీటీసీ ఇర్సవడ్ల నారాయణ , మంకిడి సమ్మయ్య , ఇర్ప వెంకటేష్ , వంగరి సదా నందం , అలెం రమేష్ , మాజీ ఎంపీటీసీ మంకిడి నర్సయ్య , మంకిడి రవి , ఎంపీ నర్సయ్య , యువజన కాంగ్రెస్ మండల నాయకులు మర్రి నరేష్ , గ్రామ పెద్దలు యూత్ సభ్యులు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## గౌరారం ప్రాజెక్టు పనులకు మోక్షం ఎప్పుడో,,,?

*.తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి26)*

గౌరారం ప్రాజెక్టు పనులు ఇప్పట్లో జరిగేనా? అనె సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.మండలం లోని నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్న గౌరారం వాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజురిచేసింది. ఎట్టకేలకు కాంట్రాక్టర్ పనులు చేపట్టెందుకు అన్నివిధాలుగ సిద్ధమయ్యడు. ఈలోపల ఫారెస్టు అదికారులు అడ్డుపడి పనులు ఆపారు. పై అధికారులు అనుమతి పొందాలని, రేంజర్ అనడంతో పనులు ఆగాయి. కలెక్టర్, డి ఎఫ్ ఓ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నట్లు, సాగునీటిశాఖ అదికారులు తెలిపారు. వర్షాకాలం సమీపిస్తుంది ఇంకాముడు నెలలే మిగిలింది. వందలాది ఎకరాలకు సాగునీరు అందవలసి ఉందని రైతులు అంటున్నారు.సాగునీటి శాఖ అధికారులు ముందడుగు వేస్తేనె పనులకు మోక్షం లభించె విదంగా ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మించక పోతె నీరంతా వృధాగ పోతుందని రైతులు అంటున్నారు. నర్సాపురం లొ 1500 ఎకరాలు ప్రదానంగా ఉన్నాయి. కాటాపురంలొ 80 ఎకరాలు పంబాపురం 500 ఎకరాలు ఐలాపురం 150 ఎకరాలు దామెరవాయి 150 ఎకరాలు ఇదియె కాకుండా నాలుగు గ్రామాలలొ చెరువులు, కుంటలు ఈవాగునీల్లతోనె నిండుతాయి. అనుమతుల కోసం ఎం ఐ అధికారులు, కాంట్రాక్టర్ ఎదిరిచూస్తున్నామని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కుడా ఎండమావి గానె ఉంచకుండా అనుమతులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# ఏటూరునాగారం వార్త

## అధిక లోడ్ తొ తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలు పట్టివేత...

ఎస్ఐ తాజుద్దీన్.రెవెన్యూ అధికారులు.

జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్.





**ఏటూరునాగారం రూరల్,మార్చి 26,ప్రభాత వార్త :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అధికలోడ్ తో నాలుగు ఇసుక లారీలు పరిమితికి మించి తరలిస్తున్న క్రమంలో మంగళవారం రాత్రి ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది 2 ఇసుక లారీలను పట్టుకున్నారు బుధవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమక్క పేట ఇసుక ర్యాంప్ నుండి 2 ఇసుక లారీలు అధిక లోడింగ్ తో ఉండగా చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి వద్ద తూకం వేయగా అధిక లోడింగ్ తో ఉండగా పట్టుకొని లారీలను అదుపులోకి తీసుకొని ఉన్నత అధికారులకు సమాచారం అందించి పట్టుబడిన లారీలను జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్ స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. వేరు వేరుగా చిన్న బోయినపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద ఇటు పోలీసు అధికారులు అటూ రెవెన్యూ అధికారులు పట్టుకున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు.జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, రాజు, పోలీస్ సిబ్బంది భూక్యా లక్ష్మణ్ నాయక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పసర సిద్దార్థ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో ఉన్న సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడంలో కొత్తవరవడి సృష్టించారు. సిద్ధార్థ పాఠశాల నుండి 13 నవోదయ సీట్లు సాధించి మండలంలోనే గాక ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నది. ప్రధానోపాధ్యాయులు కె రామ్ కిషోర్ మాట్లాడుతూ, గత సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు 13 నవోదయ సీట్లు సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రధమంగా సిద్ధార్థ పాఠశాల పేరు నిలవడం ఎంతో ఆనందంగా ఉన్నది అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి వారు నవోదయ సీట్లు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని నవోదయ సీట్లు సాధించిన పిల్లల తల్లిదండ్రులు ఎంతో ఆనందించారని అన్నారు. నవోదయ సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థుల వివరాలు చిట్ల హర్షిని గోవిందరావుపేట, తూర్పటి రామనకర్, ఘనపూర్ ములుగు, ధోనికల మనవిథ్ పసర, భూరెడ్డి కృతిక రెడ్డి పసర, పత్రి యశాశ్విని పసర, విద్వాన్ లక్ష్మీ మ్రదేవి పేట, రిత్విక్ మహాదేవపూర్, నితిహాస్ సింగారం, కోరిక వివేక్ ములుగు, గొర్ల రిషీంద్ర పసర, ముంద్రతి ఆశ్రిత పసర, భూష బోయిన మధుమిత పసర, ఇంజపల్లి వర్షాంత్ ఘన్పూర్ ములుగు విద్యార్థిని విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడంలో అద్భుత ప్రతిభ సాధించినారు.

# బయ్యారం మెయిన్‌రోడ్డు ట్రాఫిక్ సమస్యపై అధికారుల నిర్లక్ష్యం

**-షాపుల యజమానులే**

**ఫుట్‌పాత్‌ల ఆక్రమణ**

**-ప్రమాదం జరిగితేనే ట్రాఫిక్**

**సమస్యలు పరిష్కరిస్తారా..?**




**బయ్యారం,మార్చి26,ప్రభాతవార్త:** బయ్యారం మండలకేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తుందని ట్రాఫిక్ సమస్య వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకొని డ్రైనేజీలు ఉన్నా డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి ప్రక్కనే టోకు వ్యాపారులు, ఫుట్‌ఫాత్ వ్యాపారులు నిత్యం వ్యాపారం చేస్తూ జీవనం వెళ్లదీస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు షాప్ ముందు స్థలంలో ఫుట్‌పాత్ వ్యాపారం చేసే వారికి కిరాయిలకు ఇస్తూ రోడ్డు మరింత ఇరుకుగా మారుతుంది. ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవేగా ప్రకటించినా వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. బస్టాండ్ సెంటర్‌లో వాహనాలు తీసుకొచ్చి పార్కింగ్ చెద్దామన్నా షాపుల, ఫుట్‌ఫాత్‌ల వ్యాపారాలు చేసే నిర్వహకులు వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం.

బయ్యారం జగ్గుతండా పంచాయతీ అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. రామాలయం సెంటర్ నుండి జగ్గుతండా సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టే ద్విచక్ర వాహనాలు, తొపుడుబండ్లు, కూరగాయాల వ్యాపారాలు చేసుకునే వారు, ఫ్రూట్స్ షాప్ వారు రోడ్డుపైనే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి మెయిన్‌రోడ్డుపై వ్యాపారాలు చేసే వారికి వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. యూనియన్ బ్యాంకు సమీపంలో వాహనాలు ఎక్కువగా ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధికమవుతుందని అంటున్నారు. మెయిన్‌రోడ్డు వద్ద దుకాణాల ఎదుట తొపుడు బండ్లు పెట్టించి నెలకు వారి వద్ద 3 నుండి 4వేల వరకు కిరాయి వసూలు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా రోడ్డుపై వెళ్లే వాహనం అదుపుతప్పి ప్రమాధానికి గురికాకముందే సంబందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజా సమస్యల పరిష్కారం పై**

**అధికారులు దృష్టి సారించాలి**

**సాగు త్రాగు నీటి సమస్య**

**తలెత్తకుండా చూడాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**గణపురం తాసిల్దార్ కార్యాలయంలో**

**అధికారులతో సమీక్ష**



*గణపురం మార్చి 26 ప్రభాతవార్త*

అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమర్థంగా, పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులు విచారణ, త్రాగు, సాగు నీరు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనుల పురోగతి, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతంపై అధికారులు దృష్టి సారించాని తెలిపారు. పంట పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి వారం సాగు నీటిపై మండల స్థాయిలో యాసంగి పంటకు నీటి నిర్వహణపై సమీక్ష నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటకు నీటినిర్వహణపై ప్రతి మండలంలో రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సాగునీటి పంటకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు సమస్య ఎక్కడ వచ్చే అవకాశం ఉంటుందో నీటి పరిష్కారానికి రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అన్నారు. రైతులకు నీటి షెడ్యూల్ పై సమాచారం అందించాలని అన్నారు. పంటల సంరక్షణ కు అధికారులు కృషి చేయాలని అన్నారు. సాగునీరు విషయమై వచ్చే అంశాలపై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నీరు అందేలా చూడాలని అన్నారు. నీటి కాల్వల వద్ద నీటిని బ్లాక్ చేయకుండా చూడాలని, ఎక్కడైనా గేట్ బ్లాక్ చేస్తే వెంటనే అధికారులను సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన రేషన్ కార్డులు ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను గుర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, పంచాయతి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు అందక ఫీల్డ్ అసిస్టెంట్ల ఆర్థిక ఇబ్బందులు

*చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త*



వేతనాలు రాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు రమేష్, జిల్లా కార్యదర్శి మర్రి సురేష్‌లు అన్నారు. ఈ మేరకు బుదవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపిడివో శ్రీవాణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామి పనులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాంటిది గత మూడు నెలలుగా వేతనాలు నిలిచిపోయాయన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సింది పోయి వచ్చే వేతనాలే రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు వచ్చేలా చూసి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జంపాల రాజయ్య, ఇస్లావత్ రాములు, వసంత, సరిత, శ్రీలత, తప్పెట రమేష్, కర్ణాకర్, మోహన్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చెల్పూర్, గణపురం పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ.**

*గణపురం మార్చి 26 ప్రభాతవార్త*



పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షలు ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం గణపురం మండలంలోని చెల్పూర్ జడ్పిఎస్ఎస్, అలాగే మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి రీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ అన్ని గదులను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, వైద్య తదితర మోలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరింటెడెంట్లకు పలు సూచనలు చేశారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలు, పరీక్షా కేంద్రాలోని ఏర్పాట్లును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపుకు సంబంధించిన వివరాలనుఅధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన 10వ తరగతి పరిక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని పరీక్షలు చాలా ప్రశాంతంగా జరిగాయని, తదుపరి జరుగనున్న పరీక్షలు కూడా ఇదే స్ఫూర్తితో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సెల్ ఫోన్స్, వాచీలు, ఎలక్ట్రానిక్. పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా తగిన పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో తరలించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, చీఫ్ సూపరింటెండెట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ డా.సత్యశారద**

*నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త*




ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశాదర ఆదేశించారు. గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్దీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్లు, లేఅవుట్ల క్రమవద్దీకరణ ఈ నెల 31తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబేట్ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్లాట్ల క్రమబద్దీకరణకు వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలో 5732 మంది దరఖాస్తు చేసుకోగా 2271 క్రమబద్దీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని 186 మందికి క్రమబద్దీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లేఅవుట్ల క్రమబద్దీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టిపివో వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వినాశనకర విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతులు

**పంటల కనీస మద్దతు ధర చట్టంకై**
**పోరాటాలను ఉధృతం చేయాలి**
**ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన**
**హామీలను పూర్తిస్థాయిలో**
**అమలు చేయాలి**
**ఏప్రిల్ 7 8 తేదీల్లో జలంధర్ లో**
**ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు**
**రైతులపై నిర్బంధాన్ని నిరసిస్తూ**
**ఈనెల 28న ఎస్కేఎం ఆధ్వర్యంలో**
**జిల్లా కేంద్రాల్లో నిరసనలు**
**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**పెద్దారపు రమేష్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పాలకుల వినాశకర విధానాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి అనేక అవస్థలు పడుతున్నారని అఖిలభారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి కనీస మద్దతు ధర చట్టాన్ని సాధించేందుకు రాజకీయాలకు అతీతంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర




కమిటీ సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా రైతాంగ అమరులకు నివాళి అర్పించారు. అనంతరం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయరంగాన్ని రైతులను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందిస్తూ కార్పోరేట్ పెట్టుబడుదారు శక్తులకు ఊడిగం చేస్తున్నదని ఈ క్రమంలో పంటల ఉత్పత్తి ఖర్చులను పెంచి మార్కెట్ వ్యవస్థను పూర్తిగా వ్యాపారులకు మధ్య దళారులకు వదిలివేసిందని ప్రభుత్వ జోక్యం లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాటవేయడం సరికాదన్నారు. రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని రుణమాఫీ చేస్తామని సమగ్ర పంటల బీమా రైతు బీమా వర్తింప చేస్తామని చెప్పి ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు పైగా ఢిల్లీ పంజాబ్ సరిహద్దుల్లో రైతులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతుంటే నిర్బంధం ప్రయోగించి కేసులు పెట్టి జైల్లో పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని రక్షి ంచే విధంగా చట్టాల రూపొందించి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొని తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేసుకోవారు. ఈ క్రమంలో ఏప్రిల్ 7 8 తేదీలలో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో జరుగుతున్నాయని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో వేలాదికరాల్లో రైతులు పంటలు కోల్పోయిన ప్రభుత్వం స్పందించకపోవడం సరైన చర్య కాదని ఇప్పటికైనా తక్షణమే కనీసం ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున పరిహారం అందించి రైతు నాదుకోవాలని డిమాండ్ చేశారు. అట్లాగే ఎస్కేఎం ఆధ్వర్యంలో ఈనెల 28న రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు రైతాంగానికి చైతన్య పరిచేందుకు కార్యకర్తలు శక్తివంతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనే కుమారస్వామి రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య జి ప్రభాకర్ రెడ్డి ఏం మానయ్య కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ కుర్ర రవీందర్ గౌడ్ తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## రామప్ప మహా అద్భుత కట్టడం

**డిప్యూటి కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బుధవారం డిప్యూటి కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యోగుల జేఏసి చైర్మన్ వి లచ్చి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ గిరిబాబు వారికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకగా.. లచ్చిరెడ్డి రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. కాగా, రామప్ప ఆలయ పూజారులు స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలను లచ్చిరెడ్డి కి అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, శిల్పకళా సంపద గురించి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువు వద్ద కి చేరుకొని చెరువు లో బోటు షికారు చేస్తూ ప్రకృతి అందాలను తిలకించారు. వారి వెంట స్టేట్ మెంబెర్స్, స్థానిక రెవిన్యూ అధికారులు ఉన్నారు.

## ఓటిఎస్ ను సద్వినియోగం చేసుకోండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**సువర్ణావకాశం కేవలం 4 రోజులు మాత్రమే**



*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వన్ టైం సెటిల్మెంట్(ఓటిఎస్) స్కీమ్ అవకాశాన్ని వరంగల్ నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని పన్ను పై 90!! వడ్డీ మాఫీ పొందాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 202425 ఆర్థిక సంవత్సరం నకు చెందిన ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని చెల్లిస్తే, ఆస్తి పన్నుపై 90!! పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90!! వడ్డీ/పెనాల్టీలను మాఫీ చేయడం జరుగుతుందని, ఇదివరకే పన్నులు చెల్లించిన వారికి భవిష్యత్తు చెల్లింపులతో సర్దుబాటు చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని, ఈ సువర్ణావకాశం కేవలం 4 రోజులు మాత్రమే వర్తిస్తుందని, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు.

## బెస్ట్ అవేర్నెస్ పురస్కారం అందుకున్న ఎంపీడీఓ ఎన్ విజయ్ కుమార్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో విధులను నిర్వహిస్తున్న ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ కు అవార్డు రావడం ఆనంద ధాయకమని అన్నారుఈసందర్భంగా జిల్లా క్షయ వ్యాధి నివారణ మరియు స్థానిక పీహెచ్సీ వైద్య అధికారి డా. శ్రీనాద్ మరియు ఏ ఎన్ ఎం లు ఆశ వర్కర్స్. ఎస్ హెచ్ జి లు ౖపచాయితీ కార్యదర్శి శ్రీనివాస ఆధ్వర్యములో ఈ కార్యక్రమంచెయ్యగా . ఫివరు. టీబీ .వ్యాధులు ల క్యాంపు ల నిర్వహన చెయ్యగా 2024..25 ౖస. గాను టీబీ రహిత.. గ్రామ పంచాయితీలుగా ఎలుకతుర్తి. మరియు సుర్నార ఎ్నపికచేయబడగా . ఇ ౖపచాయితీ రాజ్ శాఖ.మరియు వైద్య శాఖ అధికారులు స్థానిక ఎంపీడీవో అధికారి టీబి కంట్రోల్ అధికారి హిమ బిందు.. శ్రీనాథ్. గారికి. ఆశ.వర్కర్లకు. ౖపకా. శ్రీనివాస్. స్వప్నా ౖపకా సూరారం. సానిటషన్ సిబ్బందికి అభినందనలు తెలీజేశారు.

## రేషన్ కార్డుల పనిభారం మాకొద్దు

**ఎంపీడీవో కు వినతి పత్రం అందించిన కార్యదర్శులు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శుల పై పని భారం తగదని రేషన్ కార్డుల విషయంలో మాకు అప్ప గించడం తగదని గ్రామాల్లో ఉన్న న్ వ ు న్ ్య ల ె ఎ సతమతమవుతున్నామని ఉదయము 6:00 నుండి సాయంత్రం 6 గంటల వరకుగ్రామాలలో పనిచేసిన మమ్ములను అర్థం చేసుకునే నాథుడే లేడని ఉపాధిహామీ తోపాటు ఇంటి బిల్లులు నల్ల బిల్లులవసూల్ ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏరియ వైసుగా వార్డువైజుగా తిరుగుతూ మంచినీటి సౌకర్యాలు డ్రానేజీ సౌకర్యాలు రోడ్ల శుభ్రత పరిసరాల శుభ్రత తో పాటు ప్రతి ఏరియా తిరుగుతూ 12 గంటలు సర్వీసు చేస్తున్న ప్పటికి ప్రజలు మమ్ములను తీట్లా వర్షం కురిపిస్తున్నారు పై అధికారులు మమ్ములను చిన్న సూపు చూస్తూ పని భారం తగ్గించాలని బుదవారం రోజున స్థానిక ఎంపీడీవో అధికారి ఎన్ విజయ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింద నీ ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గణపతి తెలిపారు వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ కార్యదర్శికి పనిభారం ఎక్కువైందని ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తరువాత వర్షాకాలంలో డ్రైనేజీల ప్రాబ్లం మంచినీటి ప్రాబ్లం రోడ్ల ప్రాబ్లం ఉన్నప్పటికీ ప్రతి సమస్య గ్రామాల్లో ఉన్నప్పటికీ ఇబ్బందుల పడుతూ ఇంకా మాపై పని భారం పెడుతూ రేషన్ కార్డుల విషయాలను మాపై పెట్టడం సరికాదని ఈ సందర్భంగా అన్నారు... ఈ కార్యక్రమములో గోపాల్పూర్ కార్యదర్శుల అధ్యక్షులు గణపతి. తోపాటు. ఆరేపల్లి దీపిక బావూపేట సిహెచ్ శ్రీనివాస్ గుంటూరుపల్లి టి అనిత తిమ్మాపూర్ శివకృష్ణ చింతలపల్లి జి సతీష్ ఇంద్రనగర్ జి స్వామి దామెర శిదిరాల రాజేష్ దండేపల్లి టి అఖిల ఎల్కతుర్తి వి శ్రీనివాస్ జగన్నాధపుర్ దీపిక జీలుగుల సందీప్, కేశపూర్ విద్యాసాగర్ కోతుల నడుమ అంబాడీ లావణ్య పెంచికల్పేట్ ఈ శ్రీనివాసరావు సూరారం కె స్వప్న వల్బాపూర్ నవీన్ చైతన్య రెడ్డి శాంతినగర్ మాధవి లత మొదలగువారు స్థానిక ఎంపీడీవో.ఎన్. విజయ్ కుమార్ కు వినాతి పత్రం అందించినట్లు కార్యదర్శిలు మీడియాకు వివరించారు.

## నర్సరీ మొక్కలను సంరక్షించాలి

**ములుగు ఏపీడి వెంకటనారాయణ**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



నర్సరీలోని మొక్కలను సంరక్షి ంచాలని, మొక్కలను పసిపిల్లల చూసుకోవాలని ములుగు ఏపీడి వెంకటనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వెంకటాపూర్, నల్లగుంట, లక్ష్మీ ్మదేవిపేట గ్రామాలలోని నర్సరీలను పరిశీలించారు. అనంతరం నర్సరీలలో మొక్కల వివరాలు, తనిఖీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సరీలో పెట్టిన ప్రతి ఒక్క మొక్క చనిపోకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఎలా నడుస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నారగోని సునీత, ఈసీ జనగాం సురేష్, ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, పంచాయతీ కార్యదర్శులు దుర్గ ప్రసాద్, దామోదర్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పోలోజు రామాచారి, జనగాం సునీత, కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్, నర్సరీ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 99.92శాతం హాజరు
- జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్

జనగామటౌన్, మార్చి 26 (ప్రభాతవార్త) : జిల్లా వ్యాప్తంగా నాల్గవరోజు బుధవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జిల్లా మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6238మంది విద్యార్థులకు గాను ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 6233మంది (99.92శాతం) విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పదవ తరగతి పరీక్షాకేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు ఎస్.శ్రీనివాసచారి జఫర్‌గడ్, పాలకుర్తి లలోని పరీక్షాకేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ప్రత్యేక తనిఖీ బృందాలు జిల్లాలోని ఏడు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. జనగామ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.రవికుమార్ జనగామ జిల్లాకేంద్రంలోని రెండు పరీక్షాకేంద్రాలను పరిశీలించినట్లు తెలియచేశారు. కాగా, నేడు జరిగిన పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో రమేష్ తెలిపారు.



## మూడు బాటల కాడ క్షుద్రపూజలు..!?

తరిగొప్పుల, మార్చి26 (ప్రభాతవార్త): 






అంతరిక్షంలోకి మనిషిని పంపే రోజులు వచ్చినా కూడా మూఢనమ్మకాలు, క్షుద్రపూజలు మాత్రం ఇంకా జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. అధికారులు మూఢనమ్మకాలవల్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొన్ని గ్రామాలలో కొందరు చేసే చర్యలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న సంఘటనలు కొనసాగుతున్నాయి. అదే తరహాలో... తరిగొప్పుల మండలకేంద్రంలోని చేర్యాల రోడ్డు ఊరి చివరగల మూడు బాటల వద్ద రెండురోజుల క్రితం తలలేని జంతువు మొండెం, మంగళవారం కోడిగుడ్లు, మిరపకాయలు, పసుపు, కుంకుమలతో కూడిన క్షుద్రపూజల ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తులు, బాటసారులు భయాందోళనకు గురవుతున్నారు. అటుగా వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. కాగా, గ్రామాల్లో ఇలాంటివి జరగడం సాధారణ మైనప్పటికి తలలేని గొర్రె మొండెం కనిపించడంతో ఇవి క్షుద్రపూజలే అని అనుమానంతో అటుగా వెళ్తున్న బాటసారులు, రైతులు బిక్కు బిక్కు మంటూ వారి పనులకు వెళ్తున్నారు. నర దిష్టి, ప్రేతాత్మలు అని కొంతమంది జనాలను మోసం చేస్తున్నప్పటికి, మూఢనమ్మకాలను ప్రజలు ఇంకా నమ్ముతున్నారు. కాగా, గ్రామాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని గుర్తించి వారిపట్ల కఠినచర్యలు తీసుకుంటే మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని, ప్రజలు కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మకుండా ఉంటారని గ్రామస్తులు కోరుతున్నారు.

## కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదు


- నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర

రఘునాథపల్లి, మార్చి 26 (ప్రభాతవార్త) : మూడు దఫాలుగా కాంగ్రెస్ జెండా మోసిన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఏలాంటి అవమానాలు జరిగినా, ఇబ్బందులకు గురిచేసిన ఊరుకునే ప్రసక్తేలేదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలో నియోజకవర్గ మండలాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు అనేక సమస్యలతో పార్టీ మారి వచ్చిన వారు గ్రామాలలో అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ కార్యకర్త కూడా అధైర్యపడోద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఏ స్థాయి నాయకులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులను వేధిస్తే సరైన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. పార్టీమారి వచ్చిన నాయకులతో ఇప్పటివరకు తనకు ఫోన్లో సంప్రదించిన కార్యకర్త కూడా సంతోషంగా లేరని అన్నారు. పోలీస్ అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసినా, ఇబ్బందులకు గురి చేసిన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉండి కూడా కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తే ఏ స్థాయి నాయకులైనా వారికి కూడా ఇబ్బందులు పడే రోజులు వస్తాయని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తలమని నాయకులు గాని ఇబ్బంది గురి చేస్తే అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, అల్లిబిల్లి కృష్ణ, గుగులోత్ కొమురెల్లి, కీసర దిలీప్ రెడ్డి, సదానందం, సదయ్య గౌడ్, ఎండి రషీద్, సింగపురం దయాకర్, కొలిపాక మల్లేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివాలయంలో ఘనంగా మండల పూజలు

నర్మెట, మార్చి 26 (ప్రభాతవార్త) :



నర్మెట మండల కేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలోని ఆలయకమిటీ భక్తుల సహకారంతో సుమారు 60లక్షల అంచనా వ్యయంతో నూతన ఆలయ నిర్మాణం చేపట్టి ఇటీవల విగ్రహ ప్రతిష్టలు గావించారు. కాగా బుధవారంతో 41రోజులు పూర్తి కావడంతో వేద పండితుల సూచనలతో బుధ రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు ప్రసాద వితరణ కార్యక్రమాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు పూజలలో పాల్గొనగా పదుల సంఖ్యలో జంటలు సామూహిక విశేషాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పురోహితులు గంగం నరసింహారెడ్డి దంపతులు, పారునంది శ్రీనివాస్ శర్మ, సతీష్ శర్మ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సర్కారీ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

పాలకుర్తి, మార్చి 26 (ప్రభాతవార్త) :



జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రజలు, రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆయన ఆరాతీశారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధుల పట్ల నిక్కచ్చి తగదని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో వైద్యశాల ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఎన్‌సిడి, టీబీ టీకాల కార్యక్రమాలపై ఆహ్వానం కల్పించారు. పక్కాగా అమలు చేయాలని కోరారు. మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, జిల్లా అధికారి ప్రభాకర్, వైద్యురాలు ఉష తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళకు గుర్తింపు

తరిగొప్పుల, మార్చి 26 (ప్రభాతవార్త) : ప్రతీ సంవత్సరం మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభ పురస్కారాలు, గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్, బంగారు నంది అవార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరానికి గాను గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ బంగారు నంది బహుమతికి గాను మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన భావండ్లపల్లి చిరంజీవి జానపద కళాకారుల విభాగంలో బంగారు నందికి ఎంపిక అయ్యారు. ఈ బహుమతి ఈనెల 28 రోజున హైదరాబాద్ బియం బిర్లా సైన్స్ మ్యూజియంలో అవార్డు అందుకోనున్నారు. ఈ బహుమతి కి తనను గుర్తించినందుకు మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారికి చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు.

## రైతుల సంక్షేమం కోసం కృషి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

బచ్చన్నపేట, మార్చి 26 (ప్రభాతవార్త) :



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వం అని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బచ్చన్నపేట, చేర్యాల కొమురవెల్లి మండలాలలో పలు గ్రామాల చెరువులలో నీళ్లులేక పంట పొలాలు ఎండుతున్నాయని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తెలియజేయగా మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డితో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్‌కు నీటిని విడుదల చేయాలని గతకొన్ని రోజులుగా నీటిపారుదల శాఖ ఈఈ, ఏఈలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ జనగామ అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మంత్రులతో మాట్లాడి నీటిని తపాస్‌పల్లి డ్యామ్‌కు నీళ్ల విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యానాథ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ బిరుదుపొందిన కేమిడి కనకరాజుకు ఘనసన్మానం

బచ్చన్నపేట, మార్చి 26 (ప్రభాతవార్త) :



కురుమ సంఘం అధ్వర్యంలో కేమిడి కనకరాజును బుధవారం ఘనంగా సన్మానించారు. కేమిడి కనకరాజుకు ఇటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు కళారంగంలో అందిస్తున్న సేవకులకు గుర్తింపుగా డాక్టరేట్ పురస్కారం వచ్చినందుకు గాను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఇంకా ఎన్నో అందుకోవాలని మరింత ముందుకు కళారంగంలో రచనల ద్వారా పాటల ద్వారా చిత్రీకరణలో అద్భుతమైన పాత్ర పోషించాలని కొనియాడారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య, మాజీ యూత్ అధ్యక్షుడు ఎంటె శ్రీనివాస్, బేజాడి సిద్దులు మాజీ సర్పంచ్, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు, జనగామ జిల్లా ఒగ్గు బీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జంగిటి సిద్దులు, గొర్ల కాపర్ల సంఘం డైరెక్టర్ తుప్పతి చంద్రయ్య, మండలయూత్ ఉపాధ్యక్షులు బండారి అశోక్, కరికె కరుణాకర్, బియ్యా అశోక్, మీస శ్రీనివాస్, దిడ్డిగ రమేష్, మల్ల అయిలయ్య, గుండ నర్సింహులు, మల్లయ్య, బీరయ్య, నర్సయ్య, కనకయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**-కలెక్టర్ సత్యశారద**

నల్లబెల్లి, మార్చి 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని రామతీర్థం గ్రామాన్ని ఆమె సందర్శించారు. అనంతరం ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారుల పనులను ఆమె పరిశీలించి ఈ నెల 31లోగా బెస్మెంట్ వరకు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించడంతో పాటు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు బేస్మెంట్ లెవల్ ఇంటి పనులను పూర్తి చేసుకున్నట్లయితే వారి



ఖాతాలో మొదటి విడుత లక్ష రూపాయలు జమచేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. గృహ నిర్మాణ పథకంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. వీరి వెంట సంబంధిత హౌసింగ్ డీఈ, స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి పి.రవి, ఉపాధిహామి ఏపీవో వెంకటనారాయణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## వేసవి నీటి ఎద్దడిని అధిగమించాలి



నల్లబెల్లి, మార్చి 26, ప్రభాతవార్త

వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా ఆ నీటి ఎద్దడిని అధిగమించి పంచాయతీ అధికారులు, సంబంధిత మిషన్ భగీరథ అధికారులు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని నారక్కపేట గ్రామంలో మిషన్‌భగీరథ పంప్‌హౌస్‌ను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఇటీవల మిషన్ భగీరథ పైప్ లీకైన సంఘటనను దృష్టిలో ఉంచుకొని మరోమారు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వేసవిలో పంచాయతీ ద్వారా సరఫరా అయ్యే నల్లా నీరు ఇబ్బందికరంగా మారితే ప్రైవేటు వ్యక్తుల బావుల నుండి అద్దెకు తీసుకొని నీటి సరఫరాను కొనసాగించాలని ఆయన ఆదేశించారు. నీటి ఎద్దడి విషయంలో సమస్యలు తలెత్తితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, ఈజీఎస్ ఏపీవో వెంకటనారాయణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పగడాల ప్రవీణ్‌కుమార్ మరణం తీరని లోటు

నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త



రాజమండ్రి ప్రాంతంలో దైవజనులు పగడాల ప్రవీణ్‌కుమార్ మరణం రెండు తెలుగు రాష్ట్రాల క్రైస్తవులకు తీరని లోటు అని గొప్ప మానవతావాది, సంఘసంస్కర్త, క్రైస్తవుల పక్షమున ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని బిషప్ ఎం.ఆడమ్ బెన్ని తెలిపారు. బుధవారం నర్సంపేట డివిజన్ ఫాస్టర్ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు ఫాస్టర్ లాజరు అధ్యక్షతన నిర్వహించారు. ఆర్.మత్తయి, బోడ రవికుమార్, చిన్నపెల్లి శ్రీధర్, యూ.పాల్, సీహెచ్ క్రాంతిపాల్, ఎం.పాల్, జీ.శ్రీనివాస్, ఎం.కుమార్‌పాల్, ఆర్.అబ్రహాము, సీమోన్, కే.వెంకన్న, విలియంకేరీ, కొమ్మాలు, రూబెన్, సోలోమోను, యాదగిరి, ఎఫ్రాం, సురేష్, జీ.పీటర్, పీ.రమేష్‌కేరీ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన సిద్ధార్థ విద్యార్థిని

చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్లో చదువుతున్న విద్యార్థి ముత్యం శ్రీకృతి నవోదయలో సీటు సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీకృతి నవోదయ ఎంట్రన్స్ ఫలితాల్లో అర్హత సాధించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని ఇలా నవోదయకు ఎంపిక కవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అండెం కరుణాకర్‌రెడ్డి, మోడి రమేష్‌గౌడ్, వల్ల వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ విలేజ్‌గా ఎంపికైన బొల్లికొండ

నెక్కొండ, మార్చి 26, ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బొల్లికొండ గ్రామము మోడల్ విలేజ్‌గా ఎన్నికైనట్లు జిల్లా పరిషత్ సీఈవో జి.రామ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో హౌసింగ్ పీడీతో కలిసి నిర్మాణం జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఎంపిడివో వి.ప్రవీణ్‌కుమార్, ఎంపివో జీ.దయాకర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఐదు నవోదయ సీట్లు సాధించిన బాలాజీ టెక్నో విద్యార్థులు

నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త



ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదివించుకునే ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటుగా నవోదయ కోచింగ్ సెంటర్లలో చదివించుకుంటారు. కానీ మా పాఠశాలలో చదివే విద్యార్థులు మా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఇచ్చే కోచింగ్ ద్వారా ప్రతి సంవత్సరం నవోదయాలో సీట్లు సాధిస్తున్నారని, అందుకు తమకు ఎంతో గర్వంగా ఉందని బాలాజీ విద్యా సంస్థల అధినేత డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో నవోదయలో సీట్లు సాధించిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నవోదయ సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులు, నిఖిత, ఈ.వర్షిత్, ఎ.సంజిత్, ఎ.రేవంత్, కే.దీక్షిత్‌లను అభినందించారు. వీరి విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఇష్టంతో కష్టపడి పనిచేయడం అలవాటు చేసుకొని ఒక క్రమ పద్దతిలో చదువుకుంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు నవోదయ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ఆర్ఎంపీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త



ఆర్ఎంపి వ్యవస్థ మనుగడ ప్రశార్థకంగా మారిన సమయంలో ఆర్ఎంపీలకు మద్దతుగా కౌన్సిల్‌లో గ్రామీణ ప్రజలకు ఆర్ఎంపీల సేవలు ఎంత అవసరమో వివరించి ఆర్ఎంపీలకు ట్రెనింగ్ ఇచ్చారు. ప్రభుత్వ బాధ్యత అంటూ ఖరాఖండిగా తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. తదుపరి కూడా ఆర్ఎంపీ ప్రతినిధుల సమక్షంలో ఆర్ఎంపీల సేవలను కొనియాడుతూ కరోనా కాలంలో ప్రాణాలకు తెగించిన ప్రజా సేవ చేసిన ఆర్ఎంపిల సేవలను ప్రభుత్వం కూడా ఉపయోగించుకోవాలని తెలపడం అభినందనీయమని ఇదే విధంగా ఆర్ఎంపీల గుర్తింపు పట్ల అన్ని వేదికల మీద మొదటి నుంచి ఆర్ఎంపీ, పిఎంపీలకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో చర్చించి ఈ సమస్యలను కౌన్సిల్లో లేవనెత్తడానికి ముఖ్య కార్యకర్తలైన కోదండరాం సార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు, ఎమ్మెల్యేలు మంత్రులు, ఎమ్మెల్సీలు, అధికార ప్రతిపక్ష నాయకులందరు, ఆర్ఎంపీలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, కోదండరాంసార్‌కి డివిజన్ ఆర్ఎంపీ, పీఎంపీ, అసోసియేషన్ తరుపు కృతజఞలు తెలిపారు.

## బోధన రుసుములను వెంటనే చెల్లించండి

**-ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన ప్రైవేటు కళాశాలల యజమానులు**

నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలపై ఆధారపడి నడుస్తున్నందున మూడు సంవత్సరాలకు సంబంధించి బకాయిగా ఉన్న బోధన రుసుము చెల్లించాలని నర్సంపేటకు చెందిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యం బుధవారం స్థానిక ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కళాశాలల కమిటి బాధ్యులు జీజుల సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వల్ల నిరుద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని అదేవిధంగా అద్దె భవనాలకు కిరాయిలు ఇవ్వలేని సంక్షోభానికి యాజమాన్యాలు గురవుతున్నాయన్నారు. 2023 ఆగస్టు, సెప్టెంబర్ నెలలో గత ప్రభుత్వం విడుదల చేసిన ఉపకార వేతనాల మంజూరి, టోకెన్లు వచ్చి ప్రభుత్వం వద్ద దాదాపు 600 కోట్ల ఫైలులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇంకా మంజూరి కాని ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో కళాశాలలు నిర్వహించలేక కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని దిక్కులేని పరిస్థితిలో ప్రైవేటు యాజమాన్యాలు రాబోయే సెమిస్టార్ పరీక్షలు నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఎడాది గడుస్తున్నప్పటికి బకాయిలపై ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా పెండింగ్ బకాయిలు ఇప్పించాలని కోరారు. ఆయనతో పాటు పట్టణంలోని పలు ప్రైవేటు కళాశాలల బాధ్యులు పాల్గొన్నారు.



# రూరల్ రిలేషన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రూరల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం అన్నారు. జిల్లాలోని అటవీ గ్రామాలతో పాటు ఎంపిక ప్రాతిపతికన 19 ప్రాథమిక, ఉన్నత పాఠాలల్లో లైబ్రరీలు, స్పోర్ట్స్ కిట్లను, జ్ఞాన్ కి, ఫిట్ కి కార్యక్రమం ద్వారా సంస్థ వ్యవస్థాపకుడు పూణే కు చెందిన ప్రదీప్ లోకండే తన ఆర్గనైజేషన్ ద్వారా అందించడం జరిగిందని, మంచి విలువలకు సంబందించిన పుస్తకాలు, యోగా, ధ్యానం, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాసం, నీతి కథలు, వివిధ రకాల ఉపయోగకరమైన పుస్తకాలు ఉన్నాయని, పిల్లల మనోవికాసానికి, ఆరోగ్యవంత సమాజానికి, లైబ్రరీలు, స్పోర్ట్స్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని, ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ రిలేషన్ సంస్థ ప్రతినిధులు నితీన్ కుమార్ నంద కుమార్, సిసి ఫసియొద్దీన్, పాల్గొన్నారు.

# చిట్యాల లో బంద్ ప్రశాంతం

చిట్యాల, మార్చి 26 ప్రభాతవార్త:




జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మంజూరైన కార్పొరేట్ సెలూన్ లను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నాయి బ్రాహ్మణ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం షాపులను బంద్ చేసి నాయి బ్రాహ్మణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి శ్రీనివాస్, తూముల సంజీవ్ లు మాట్లాడు తూ కులవృత్తులను చిన్నాభిన్నం చేసే క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సెలూన్ లను ఏర్పాటు చేస్తుందని ఆరోపించారు. నాయి బ్రాహ్మణులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మాదాసు నాగరాజు, దేవేందర్, తూముల శైలేందర్, రాజ్ కుమార్, మేడిపల్లి రమేష్, మురహరి, భానుచందర్, భూపతి, సూత్రపు శివాజీ, నాగ వంశీ, భాస్కర్, ఓదేలు, రాజేష్, రాజు, తిరుపతి, మహేష్, రవితేజ, కొమురయ్య, రాకేష్, మహేష్, రాములు నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

# ఏపివో మంగమ్మను బదిలీ చేయాలి

మరిపెడ,మార్చి26,ప్రభాతవార్త:



మరిపెడ మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకంలో దీర్ఘకాలికంగా గత 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏపివో మంగమ్మను బదిలీ చేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్‌డిఓ పిడికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వారు వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇటీవల కాలంలో ఉపాధిహామి పనుల్లో అవినీతి అక్రమాలు భారీస్థాయిలో బయటపడ్డాయని అయినా వారిని బదిలీపై చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సాధారణ బదిలీల్లో తాను ఇక్కడి నుండి బదిలీ కాకుండా రాజకీయ ప్రాభాల్యంతో ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆయన వెంట సిపిఐ నాయకులు ఉన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు

**సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తాం**

**ఎస్ఐ రేఖ అశోక్**

గణపురం మార్చి 26 ప్రభాతవార్త



శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని ఇతరులను అవమానించే విధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులలో పోస్టులు పెడితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్థులకు సూచించారు అదేవిధంగా గ్రామంలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసినా ఇతరుల పట్ల ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేసినా వాట్సప్ స్టేటస్ లు పెట్టినా వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఏ రకమైన సమాచారం ప్రచారం చేసినా గ్రూపు అడ్మిన్ లదే బాధ్యతని గ్రామస్థులకు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్థులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గ్రామస్థులకు ఎలాంటి సమస్య వచ్చినా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ రేఖ అశోక్ ప్రజలకు సూచించారు.

# ఆత్మహత్యలు వద్దు - జీవితం ముద్దు

**-మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్**

మరిపెడ,మార్చి26,ప్రభాతవార్త:

జీవితం అనేది ప్రశాంతంగా జీవించడానికి తప్ప ఆత్మహత్యలు చేసుకోవడానికి కాదని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ సైకాలజిస్టుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని తెలిపారు. ఆత్మహత్య ప్రయత్నం చేసే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి అన్ని దారులు మూసుకపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని ఆ ప్రమాధకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే వారు బయటపడుతారన్నారు. డాక్టర్ అశోక్ గత పదేండ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషిచేస్తూ 28మంది జీవితాలను కాపాడడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, సూరత్, వీరన్న, ఆడెపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త

# స్విమ్మర్లను అభినందించిన సింగరేణి జిఎం

కోల్ బెల్ట్, మార్చి 26, ప్రభాతవార్త



భూపాల్ పల్లి ఏరియా సిమ్మింగ్ పూల్ నందు డిసెంబర్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో మెడల్స్ సాధించి.. విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి సిమ్మింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను బుధవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తన చాంబర్లో విద్యార్థులను అభినందించారని ఏరియా అధికార ప్రతినిధి కె మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఈ స్విమ్మింగ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలా క్రీడల్లో పాల్గొనడం చాలా అభినందనీయమని మరియు వీరిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు కూడా అభినందనీయులని, క్రీడల పట్ల ప్రతి ఒక్కరు అంకితభావంతో సాధన చేస్తూ క్రీడల్లో పాల్గొని బహుమతులు సాధించి ఉన్నత చదువులు మరియు ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే వీరికి స్విమ్మింగ్ నేర్పించిన కోచ్ పాక శ్రీనివాస్ నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైపీఎం క్రాంతి కుమార్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, కోచ్ రాజమోలి పాల్గొన్నారు.

# మహాసభలకు బయలుదేరిన సింగరేణి ప్రతినిధులు

కోల్ బెల్ట్, మార్చి 26, ప్రభాతవార్త




ఈనెల 28 నుండి 30 వరకు రాంచీలో జరగనున్న 11వ ఆలిండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ సిఐటియు మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలకు కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో పనిచేస్తున్న సిఐటియు అనుబంధ సంఘాల ముఖ్య ప్రతినిధులతో పాటు సింగరేణి నుండి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నుండి 30 మంది వరకు ప్రతినిధులు బుధవారం రామగుండం స్టేషన్ నుండి బయలుదేరడం జరిగింది. ఈ మహాసభలలో బొగ్గు రంగంలో ప్రభుత్వ విధానాల వలన సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు, బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న మన సమస్యలతో పాటు లేబర్ కోడ్ల వలన బొగ్గు గని కార్మికులకు జరిగే నష్టాలు మరియు కోల్ ఇండియా అగ్రిమెంట్లు సింగరేణిలో అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై చర్చించనున్నారు. ఈ మహాసభలకు యూనియన్ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తో పాటు భూపాల పల్లి నుండి కంపేటి రాజయ్య తో పాటు పలువురు సిఐటియు ప్రతినిధులు బయలు దేరారు.

# చిట్యాల లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

చిట్యాల, మార్చి 26 ప్రభాతవార్త :

చిట్యాల మండల కేంద్రంలో పోచమ్మ తల్లి బోనాలను భక్తులు అంగరంగ వైభవంగా బుధవారం రాత్రి జరుపు కున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన పోచమ్మ తల్లికి నైవేద్యం, కల్లు శాకాలను సమర్పించి, భక్తులు పోచమ్మ తల్లి అనుగ్రహం కోసం బోనాలను సమర్పించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పోచమ్మ తల్లికి తమ మొక్కులను సమర్పించారు. తమ పిల్ల పాపలను కాపాడాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు వేడుకున్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ కళ్యాణ మహోత్సవం

మహబూబాబాద్ రూరల్,మార్చి26,(ప్రభాతవార్త): మహబూబాబాద్ జిల్లాలోని రెడ్యాల గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద మంత్రోచ్చరణల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సంవృద్ధిగా వెలుగొందాలని సంవత్సరం విడిచి సంవత్సరం మైసమ్మ అమ్మవారి కళ్యాణాన్ని



ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దుపల్లి ఉపేందర్, జాతీయ బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి వెంకటరమణ, ఎస్సి,ఎస్టి,బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగందర్, వార్డెన్ మోహన్, బిక్షపతి, సురేందర్‌రెడ్డి, నర్సింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్‌ల సేవలు భేష్

**- అభినందించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి26,(ప్రభాతవార్త):



మహబూబాబాద్‌లో మూడవ రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా అండర్ బ్రిడ్జి మూసివేయడంతో ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా పర్యవేక్షించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు విశేష సేవలందించారని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ వారిని అభినందించారు. బుధవారం వారికి వాటర్ ఫ్లాస్క్‌లు పంపిణీ చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారన్నారు. ఈ వేసవిలో సూర్యుడి ప్రతాపాన్ని ఎదుర్కొంటూ విధులు నిర్వహించడం కష్టమని అన్నారు. నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్భానికి తగ్గట్టు విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, ఎస్.బి సిఐ చంద్రమౌళి, టౌన్ సిఐ దేవేందర్, ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్‌లో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి26,(ప్రభాతవార్త):




హైద్రాబాద్‌లో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఒడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు గుజ్జు కృష్ణవేణి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు నిమిషానికి ఒకటి జరుగుతున్నా వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యారన్నారు. వాటిని అరికట్టకుండా అందాల పోటీలను నిర్వహించడం సిగ్గుచేటని, మహిళలను నేటికి ప్రభుత్వాలు అంగడి సరుకుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీల పేరుతో హైద్రాబాద్‌లో వ్యాపార లాభం కోసం చూడకుండా పోటీలను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కల్పన, మునిత, జ్యోతి, పద్మ, స్వప్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సంతావేలం ఆదాయం రూ.8లక్షలు

బచ్చన్నపేట, మార్చి 26 (ప్రభాతవార్త): బచ్చన్నపేట పశువుల సంతావేలం ఆదాయం రూ.5లక్షల 70వేలు వచ్చినట్లు బచ్చన్నపేట స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి.రామరావు నాయక్ తెలిపారు.బచ్చన్నపేట మండలకేంద్రంలోని బచ్చన్నపేట గ్రామపంచాయతి ఆవరణలో బచ్చన్నపేట పశువుల సంత, దక్క, తైబజార్ వేలపాటలు నిర్వహించారు. పశువుల రహదారి పాట రూ.5.18లక్షలతో మంచాల వినయ్, తై బజార్‌ను రూ.2.55లక్షలతో దేవిని నగేష్, దక్క రూ.27వేలుమంచాల వివేక్ దక్కించుకున్నారు. వేలం పాటలో దక్కించుకున్న వారు ఏప్రిల్ 1వ తేదీనుంచి మార్చి 31, 2026 వరకు కొనసాగుతుందన్నారు. ఎంపిడివో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి పి.నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల బారాన్ని తగ్గించాలి



మరిపెడ,మార్చి26,(ప్రభాతవార్త): మరిపెడ మున్సిపాలిటిలో పెంచిన పన్నుల బారాన్ని తగ్గించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మరిపెడను మున్సిపాలిగా ఏర్పాటు చేసిన అనంతరం స్వార్ధ రాజకీయాల కోసం పన్నులు పెంచడంతో కొంతమందికి ఆర్థికభారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పన్నులు పెంచడంతో పట్టణ ప్రజలు తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, 500జనాభా కలిగిన తండాలను పంచాయతీలుగా చేయకుండా మున్సిపాలిటి కేంద్రంలో కలిపి తండాలను, పట్టణాలను ఒకే కోణంలో చూడడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి పెంచిన పన్నులను వెంటనే తగ్గించాలన్నారు. అదేవిధంగా కొన్ని వార్డుల్లో మంచినీటి కొరత ఏర్పడుతుందని మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందడం లేదని తక్షణమే నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండగాని మధుసూదన్, బాణాల రాజయ్య, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, బొడపట్ల రాజశేఖర్, దొంతు మమత పాల్గొన్నారు.

## బిపి టాబ్లెట్స్ క్రమం తప్పకుండా వాడాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి26,(ప్రభాతవార్త):



బిపి టాబ్లెట్స్ వాడే వారు క్రమం తప్పకుండా వాడాలని హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ ఎం.సందీప్ తెలిపారు. బుధవారం సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్‌తో కలిసి మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్ సబ్‌సెంటర్, కృష్ణ కాలనీ సబ్‌సెంటర్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిపి టాబ్లెట్స్ క్రమం తప్పకుండా వాడాలని, ప్రతినెలా పరీక్షలు చేయించుకుంటున్నారా లేదా అని ఏమోతాదులో వ్యాధి తగ్గిందో నిర్ధారించుకున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆహార నియమాలు పాటించాలని, కారం, ఉప్పు మోతాదులో వాడాలని తెలిపారు. ప్రతి నెల పరీక్షలు చేయాలని, సబ్‌సెంటర్‌లో చేసే పరీక్షలకు ఆశాలకు, సిస్టర్‌లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్మద, ఏఎన్ఎంలు దీనదైవతి, లలిత, ఆశా కార్యకర్తలు మాధవి, మహేశ్వరి, మమత, విజయ, మంగ, విజయ, సరిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

## ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు

మహబూబాబాద్ రూరల్,మార్చి26,(ప్రభాతవార్త): జిల్లాలో పదొవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి తెలిపారు. నాల్గొవ రోజు బుధవారం 8190మంది విద్యార్థులకు గాను 8183 మంది విద్యార్థులు హాజరుకాగా ఏడుగురు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యార్థుకు 57మంది విద్యార్థులకు గాను 47మంది హాజరుకాగా 18మంది గైర్హాజరైనట్లు తెలిపారు. డిఈవో నాలుగు సెంటర్లను తనిఖీ చేయగా, ఎసిజిఈ మందుల శ్రీరాములు 5సెంటర్లను తనిఖీ చేశారని, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

## బయ్యారం మోడల్ హాస్పిటల్ డాక్టర్‌గా విజయ్‌కుమార్

బయ్యారం,మార్చి26,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గతంలో ఇంచార్జ్ డాక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సాగర్ తమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మురళీధర్ చర్యలు తీసుకొని ఆయన స్థానంలో డాక్టర్ విజయ్‌కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలకేంద్రంలో నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని, ప్రతి ఒక్కరు వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చి తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మండలకేంద్రంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు నిత్యం అందుబాటులో ఉంటారని వారి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. గతంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించి బదిలీపై బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు తెలిపారు.

## ఐకెపి వివోఏల అరెస్ట్ అప్రజాస్వామికం

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి26(ప్రభాతవార్త): ఛలో హైద్రాబాద్ కార్యక్రమంలో భాగంగా వివోఏలను అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. దానికి నిరసనగా బుధవారం స్థానిక వివేకానంద సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని చెప్పి ఐకెపి వివోఏలు మహిళలు అని చూడకుండా రాత్రిసమయంలో అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. వివోఏలపై ప్రభుత్వ నిర్బంధాన్ని వెంటనే ఆపాలన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఐకెపి వివోఏలకు రూ.20వేల వేతనం ఇస్తూ నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఇచ్చిన హామిలను అమలు చేయలేదన్నారు. వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఐకెపి వివోఏలకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు ఇవ్వాలని కోరారు. వారికి ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మచ్చ వెంకన్న, రజాక్, జిల్లా కార్యదర్శి చింతా మౌనిక, వెలిశాల సుధాకర్, అరుణ, శోభ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తూకంలో తేడాలొస్తే కేసులు నమోదు చేస్తాం

నెల్లికుదురు,మార్చి 26, ప్రభాతవార్త



వినియోగదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థలో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తూకం ఏలాంటి తేడాలొచ్చినా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తూనికలు కొలతల జిల్లా అధికారి విజయ్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 2025 సంవత్సరానికిగాను డీలర్లు వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేసి ముద్రలు వేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మట్లాడుతూ....నెల్లికుదురు మండలంలోని 44 రేషన్ షాపులకు గాను 38మంది రేషన్ షాపులకు సంబందించిన కాంటాలకు 2025సంవత్సరం ముద్రలు వేయడం జరిగిందని,మిగితా డీలర్లు కూడ నిర్ణిత గడువులోపు కాంటాలను దృవీకరించుకోవాలని లేని యెడల తాము తనిఖీ చేస్తున్న సమయంలో 2025 సంవత్సరం కాకుండా పాత సంవత్సరంపై కాంటాలు వాడుతున్నట్లైయితే తప్పని సరి కేసులు చేస్తామని,ఈ విషయాన్ని డీలర్లు గమనించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల శాఖ సిబ్బంది,ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంఘం మండల అద్యక్షులు రాజేష్‌నాయక్,బాదం ఉప్పలయ్య,పెరుమాండ్ల రామనాథం,ఎచ్ చైతన్య,మల్లేష్,శంకర్,కత్తుల గిరిజ,మద్ది బుజ్జమ్మ,ఫర్నే రామాదేవి,సలుగు రమాదేవిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ముకుందరావు

తొర్రూరు,మార్చి 26,ప్రభాతవార్త



తొర్రూరు బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) నూతన అధ్యక్షులుగా అలినేని ముకుందరావు,జనరల్ సెక్రటరీగా మైలపాక అశోక్,ఉపాధ్యాక్షుడిగా ఘణపురం రామకృష్ణ జాయింట్ సెక్రటరీగా మిడతపల్లి ఎల్లేష్,ట్రెజరర్ గా నాగరాజు మాదగాని,స్పోర్ట్స్ ,కల్చరల్ సెక్రటరీ పల్లవి,ఇ.సి మెంబర్లు బాషిపంగు వెంకటేశ్వర్లు,జెల్లా భాస్కర్,మహిళ ఇసి మెంబర్ విజయ లు బుధవారం జరిగిన ఎన్నికల్లో వెంకన్న,సైదులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ముకుందరావు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.న్యాయవాదుల విలువలు కాపాడుతూ,తమ సంక్షేమం,కక్షిదారుల సేవల కొరకు కృషఙ చేస్తామని తెలిపారు.

## మత రాజకీయాలు సృష్టించడం సిగ్గు చేటు

పర్వతగిరి, మార్చి 26, ప్రభాతవార్త



మత రాజకీయాలు సృష్టించడం సిగ్గుచేటని సీనియర్ నాయకులు దబ్బెట నర్సయ్య అన్నారు. పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం నాయకులు కుల సంఘాల నాయకులు బుదవారం సమావేశమై ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తారు విందు ఇస్తే మైనార్టీలకు వీరకంగా ఇఫ్తార్ విందు ఇస్తారని బిజెపి నాయకులు మాట్లాడడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ అంటేనే లౌకవాద పార్టీ సర్వ మతాలకు జర్వజనులకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు గుండెల్లో ఉన్నటువంటి పార్టీ అలాంటి పార్టీకి ప్రతినిధులైన మా ఎమ్మెల్యేని బిజెపి వాళ్ల ఈ రకంగా మాట్లాడడం వారి మతతత్వం నిదర్శనం భారతదేశం అంటేనే లౌకికవాదం ఈ విషయాన్ని బిజెపి వాళ్లు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ ఎస్సీ, విభజన కోసం నీక్షించి ఉన్న మాకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి అన్ని పార్టీలను ఏకం చేసి మా చిరకాలం ఏబీసీడీ వర్గీకరణ బిల్లును దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో శాసన సభ ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేయించినందుకు అన్ని పార్టీల ఎమెమ్లప్యేలకు ముఖ్యంగా ఎమ్మెల్యే నాగరాజుకి మరియు, మంత్రి వర్గ ఉపసంఘమునకు దళిత జాతి పక్షాన ప్రత్యేమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కనకయ్య, దండంపెల్లి సైదులు, తాళ్ల రమేష్, చల్ల వెంకన్న, జక్కి గోపన్న వివిధ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి

పర్వతగిరి, మార్చి 26, ప్రభాతవార్త

ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సీఈవో జీ.రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం హౌసింగ్ పీడీ గఫనతి, ఎంపిడివో ఎం.శంకర్‌నాయక్, ఎంపివో పీ.శ్రీనివాస్‌లు ఇందిరమ్మ కమిటీకి, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు గ్రామ ప్రజలకు ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు త్వరగా ఇల్లు కట్టుకోవాలని, సలహాలు, సూచనలు ఇచ్చారు.

## వడదెబ్బ నుండి అప్రమత్తంగా ఉండాలి

చిన్నగూడూరు,మార్చి 26,ప్రభాతవార్త



వేసవి సీజన్ సమీపించినందున ప్రజలు వడదెబ్బ నుండి అప్రమత్తంగా ఉండాలని ఉగ్గంపల్లి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో డియంహెచ్‌వో ఆదేశాల మేరకు తహశీల్దారు మహబూబ్‌అలీ, ఎంపిడివో రామారావు, ఎస్సై ఝాన్సీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగులకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అయితే తప్పా బయటకు రావొద్దని, ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్దులు, దీర్ఘకాలిక వ్యాదులు ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, గొర్రెల, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. వడదెబ్బ తగిలితే ఆ వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స చేసి దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, సిహెచ్‌వో వలిఉద్దీన్,ఎంఎల్‌హెచ్‌పి సుమలత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విరాళం

పర్వతగిరి, మార్చి 26, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం వడ్లకొండ రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కొరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్‌నాగరాజు తమవంతు సహాయంగా 1.01116 అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి నూటపదహార్లు నగదు రూపకంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, వడ్లకొండలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీసీతరామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులకు వడ్లకొండ మాజీ ఎంపిటిసి అత్తి రేవతికుమార్, మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ ఆధ్వర్యంలో దేవస్థానం నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. వారిని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, కరిమిల్ల దేవేందర్‌రావు, చందసాని సమ్మయ్య, జుట్టుకొండ రమేష్, జుట్టుకొండ రాజు, తక్కళ్లపల్లి సంపత్‌రావు, కరిమిళ్ల దుర్గారావు, దాడి లింగయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, కోదాటి కుమార్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు : తహశీల్దార్ రాజు

నెల్లికుదురు,మార్చి 26, ప్రభాతవార్త

మండలంలోని ఆకేరువాగు పరిసర ప్రదేశాల నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... మండలంలోని మునిగలవీడు, నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపల్లి, ఎర్రబెల్లిగూడెం,మేచరాజుపల్లి ఆకేరువాగు శివారు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైన అక్రమ ఇసుక రవాణాను మానుకోవాలని,లేనిపక్షంలో చట్టరీత్య కేసులుపాలు కావల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిటి తరంగణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడంబా దాడుల్లో ఇద్దర్ని రిమాండ్‌కు తరలింపు :

### ఎక్సైజ్ ఎస్సై రవళిరెడ్డి

నెల్లికుదురు,మార్చి 26, ప్రభాతవార్త



నెల్లికుదురు,తొర్రూరు మండలాల్లో నిర్వహించిన గుడంబా దాడుల్లో ఇద్దర్ని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై రవళిరెడ్డి తెలిపారు.బుధవారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...ప్రభుత్వ నిషేదిత నాటు సారాయి తయారీ,రవాణాతోపాటు నల్లబెల్లం రవాణా చేయడం,విక్రయించడం చట్టరీత్య నేరమని,ఈలాంటి చర్యలకు పాల్పడితే కేసులు తప్పవని హెచ్చరించారు.గుడంబా దాడుల్లో పట్టుబడిన వ్యక్తులు నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సత్తమ్మ భర్త రామచంద్రు,తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గుంటుక యాకయ్య తండ్రి వెంకటయ్యలు తహశీల్దార్ ముందు బైండోవర్ ఉల్లంఘించిన కారణంగా బ్రిచ్ కేసులు నమోదు చేసి ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు మధుకర్‌రావు,శ్రీనివాస్ కుమార్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలను నిర్భందించడం హేయమైన చర్య

ఇనుగుర్తి,మార్చి 26, ప్రభాతవార్త

ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న అశాలను నిర్భందించడం హేయమైన చర్య అని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు.మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో బూర లక్ష్మి ఆధ్వర్యంలో రాస్తారోఖో నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ న్యాయమైన డిమాండ్లలను పరిష్కరించాలని ఛలో హైద్రబాద్‌కు వెళ్తున్న అశాలను నిలిపి వేయడంతో ఉద్యమం మరింత ఉదృతం అవుతుందన్నారు.తక్షణమే రాష్ట్రప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కనీస వేతనం రూ.18వేలు,రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం రమ, శ్రీలత ,లలిత,రాధ,సుజాత,కవిత,మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ గృహ నిర్మాణానికి గ్రహణం

## రెండు మాసాలైనా పూర్తికాని వైనం

*గూడూరు, మార్చి 26, ప్రభాతవార్త*

పేదలకు నీడ కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి చేపట్టిన నమూనా గృహ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఈ నెలాఖరుకల్లా గృహ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల ముందు ప్రదర్శనకు సిద్ధంగా ఉంచుతామని చెప్పిన సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. మరో మూడు రోజుల్లో ఈ నెల పూర్తవుతుండగా నమూన గృహ నిర్మాణం మాత్రం పూర్తయ్యే పరిస్థితి లేదు. నెల రోజుల క్రితం ప్రారంభించిన ఈ నిర్మాణం పునాదులకే పరిమితమై ఉంది. ఇందిరమ్మ గృహాలకు ప్రభుత్వం మంజూరు చేసే రూ.5 లక్షల వ్యయంతోనే ఈ నమూన భవన నిర్మాణాన్ని ప్రతి మండలంలో చేపడుతున్నారు. కాగా గూడూరు మండలానికి సంబంధించి కూడా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో హౌజింగ్‌శాఖ ఆధ్వర్యంలో ఈ ఇందిరమ్మ నమూనా గృహాన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులు ప్రారంభించి సుమారు రెండు మాసాలు కావస్తుండగా గత నెల 27న నిర్మాణ పనులను పరిశీలించేందుకొచ్చిన సంబంధింత ఎఇలు 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 42 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఇక్కడ మాత్రం తాము నెల రోజుల్లోనే ఈ నిర్మాణం పూర్తి చేసి ప్రదర్శనకు సిద్ధం చేస్తామని చెప్పారు. ఆ తర్వాత పునాది బెడ్ పోయడం వరకు మాత్రమే పని జరిగి



నిలిచిపోయింది. ఇది జరిగి నేటికి సరిగ్గా నెల కావస్తున్నా నమూన గృహ నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. అధికారులు చెబుతున్నట్లుగా నమూన గృహ నిర్మాణానికి ఇచ్చిన సమయం 42 రోజులు కూడా దాటిపోవడం గమనార్హం! నిర్మాణం కోసం తెప్పించి పెట్టిన సిమెంట్ ఇటుకలు, కంకర, ఇసుక అలాగే పడి ఉన్నాయి. అయితే నమూన గృహ నిర్మాణానికి సంబంధించి భాధ్యత తీసుకున్న వ్యక్తుల విషయంలో అధికార పార్టీకి చెందిన రెండు గ్రూపుల మధ్య చోటు చేసుకున్న వివాదమే నమూనా గృహ నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడానికి కారణంగా స్థానికులు చెప్పుకుంటున్నారు. ఏదిఏమైనా ఉగాది పర్వదినం సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులను ప్రకటించే దిశగా ప్రభుత్వం తన కసరత్తును వేగవంతం చేస్తున్న సమయంలో నమూనా గృహ నిర్మాణం విషయంలో చోటు చేసుకుంటున్న జాప్యంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి త్వరలో నమూనా భవనాన్ని ప్రదర్శనకు సిద్ధం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఉగాది నాడే లక్ష్మమ్మక్క జాతర

## 29 నుండి 31 వరకు వేడుకలు

*గూడూరు, మార్చి 26, ప్రభాతవార్త*

మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే లక్ష్మమ్మ జాతరకు సంబంధించి ఈ సంవత్సరం ప్రత్యేకత చోటు చేసుకుంది. ఉగాది పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజు లక్ష్మక్క జాతర జరుపుకోవడం కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్నది. అయితే ఈసారి ఉగాది పండుగ ఆదివారం రోజే రావడంతో అదే రోజు లక్ష్మక్క జాతర నిర్వహించనున్నారు. ఈమేరకు జాతరను మూడు రోజుల పాటు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 29న జాతర ప్రారంభించి 31తో ముగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని మూడు ప్రాంతాల్లో ప్రతి యేటా ఈ జాతర నిర్వహిస్తారు. గిరిజనులు భారీగా తరలి వచ్చే లక్ష్మక్క జాతరకు తొలుత మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో బీజం పడింది. అప్పట్లో అప్పరాజుపల్లి శివారులో ఉన్న జోషితండాకు చెందిన ధారావత్ కుటుంబం వారు ఈ వేడుకకు శ్రీకారం చుట్టారు. గిరిజన సాంప్రదాయ రీతిలో నిర్వహించే ఈ జాతరకు సుమారు వందేళ్ల చరిత్ర ఉంది. ఎంతో ప్రాశస్త్యం పొందిన ఈ జాతర మండలంలోని మరో రెండు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన పడమటితండా, గుండెంగ శివారులోని గుడితండాలో ఈ జాతర ప్రతియేటా జరుగుతుంది. ప్రస్తుతం దుబ్బగూడెం గ్రామపంచాయతి పరిధిలోకి వచ్చిన జోషితండాకు చెందిన దారావత్ కుటుంబం వారికి అమ్మవారు పులి రూపంలో ప్రత్యక్షమై తనకు గుడి కట్టి పూజలు చేయాలని



చెప్పిన క్రమంలో ప్రతియేటా జాతరకు శ్రీకారం చుట్టినట్లు చెప్పుకుంటారు. జోషితండాకు చెందిన దారావత్ బిచ్చా, దారావత్ నత్తు, దారావత్ వీరులు పూజారులుగా వ్యవహరిస్తూ ఈ జాతర నిర్వహకులుగా కూడా కొనసాగుతున్నారు. కాగా ఈ సంవత్సరం నిర్వహించనున్న జాతర వివరాలను ధర్మకర్తలు ప్రకటించారు. మార్చి 29న అమ్మవారి అలంకరణ, ఊరేగింపు, 30న ఉగాది పర్వదినం రోజు అమ్మవారి తలంబ్రాల వేడుక నిర్వహిస్తారని, ఆ తెల్లవారి సాయంత్రం వరకు జాతర కొనసాగుతుందని ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్న నత్తు, స్వామి, అనిల్, ఈరు, సీతారాం తెలిపారు. మూడు రోజుల పాటు జాతరను ఘనంగా నిర్వహించేందుకు పూజారులు నిర్ణయించి ఆ దిశగా ప్రచారం కూడా చేపట్టారు. మండలంలో జాతర నిర్వహించే మూడు ప్రాంతాలలో కూడా గుళ్లు నిర్మించిన పూజారులు జాతరకు ముందు వెదురు రూపంలో అమ్మవారిని జాతర స్థలానికి తరలించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈసారి కూడా ఈ జాతరలు భక్తులను విశేషంగా ఆకర్షించనున్నాయి.

# ప్రమాదబీమా చెక్కు అందజేత

*కేసముద్రం, మార్చి 26, ప్రభాతవార్త*




మండలంలోని సబ్‌స్టేషన్‌తండాకు చెందిన గుగులోతు వెంకన్న గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఎస్‌బిఐ ప్రమాదబీమా పథకం ద్వారా మంజూరైన రూ.20 లక్షల చెక్కును ఎస్‌బిఐ డిజిఎం గన్‌శ్యాం సోలంకి మృతుడి భార్య కళ్యాణికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బిఐ ఖాతాదారు ప్రమాద బీమా పథకంలో చేరాలని, ఖాతాదారుడి కుటుంబానికి ఆపత్కాలంలో అది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎం షేక్ అబ్దుల్ రహీం, మేనేజర్ శ్రీకాంత్, బీమా క్లస్టర్ మేనేజర్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రాజీవ్ వికాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*కేసముద్రం, మార్చి 26, ప్రభాతవార్త*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగులకు వరమని, వారంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ కోరారు. మహిళలకు, పురుషులకు ఉపయోగకరంగా ఉండే అన్ని రకాల యూనిట్లకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించనున్నదన్నారు. ఈ వ్యాపారాల ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శనాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా లబ్ది పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పథకాన్ని ప్రజల్లోకి తెస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# లైబ్రరీ సైన్స్‌నూతన మెంబర్ ఇన్చార్జిగా రాధిక రాణి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ నూతన మెంబర్ ఇంచార్జ్‌గా లైబ్రరీ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి.రాధిక రాణి ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. డాక్టర్ రాధిక రాణి ప్రస్తుత మెంబర్ ఇంచార్జ్ ఆచార్య సి.జే. శ్రీలత నుంచి బాధ్యతలు బుధవారం స్వీకరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# 'కాంగ్రెస్ నాయకుడి ఇఫ్తార్ విందు

*గూడూరు, మార్చి 26, ప్రభాతవార్త*



రంజాన్ మాస ఉపవాస దీక్షలు కొనసాగుతున్న క్రమంలో గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ ఆధ్వర్యంలో బుధవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈమేరకు గూడూరులోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న మజీద్‌లో బుధవారం ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష విరమించుకున్న తర్వాత పండ్లు, ఇతర ఆహార పదార్థాలు అందజేసారు. ఈ సందర్భంగా కొమ్మాలునాయక్‌తో పాటు ఆ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ బొల్లికొండ మధులతో పాటు ఎండి రసూల్, చంటి స్వామి, సయ్యద్, ఆర్ యాకయ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్ అందజేసిన మాజీ ఎంపిపి

*గూడూరు, మార్చి 26, ప్రభాతవార్త*

గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన యూత్‌క్లబ్ సభ్యులకు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ క్రికెట్ కిట్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల యువకుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని, చెడు మార్గంలో పయనించకుండా మంచి స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. క్రికెట్‌ను నిత్యం ప్రాక్టీస్ చేసి ఆ క్రీడలో రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరగణంతో పాటు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో..రెవెన్యూ శాఖ బలోపేతం

**గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం**

**10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం**

**లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి**

**ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు సాధించాము**

**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించాము**

**భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు**

**సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**





ములుగు జిల్లా ప్రభాత వార్త,

ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే .. మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలోసొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షి ంచారు. తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు...33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహాశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టం2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడంతెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లాటీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్, రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్వీకరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి యువకులు వెబ్సైట్అధికారిhttps://tgobmms.gg.gov.in ఆన్లైన్ దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ, మున్సిపల్ పరిధిలో. మున్సిపల్ కమిషనర్ కు అందచేయాలని తెలిపారు. జిల్లాకు చెంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు ఫోన్ నెంబర్, ఫోటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు తేదీ 5.04.2025 వరకు ఉందని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టరులు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారు లు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి కార్యదర్శిగా ఎన్నికైన వెంకటేష్

### శాలువాతో సన్మానించిన గ్రామస్తులు

ప్రభాత వార్త ఎల్కతుర్తి



ఎల్కతుర్తి మండలమూ గోపాల్పూర్ గ్రామానికి చెందిన చిదురాల వెంకటేష్ ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చెయ్యగా గ్రామస్థులు చిదిరాల వెంకటేష్ సేవా అవసరమని గ్రామస్థులు బుగారం రోజున వెంకటేష్ ని సాల్వతో ఘనంగా సత్కరించారు గోపాల్పూర్లో చిత్రాల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల తెలంగాణ పద్మశాలి తెలంగాణ పద్మశాలి అధ్యక్షులు రాపోలు వీర మోహన్ చేనేత ఐక్యవేదిక అన్నగారికి ధన్యవాదములుతెలుపుతూ గోపాలపుర గ్రామానికి చెందిన చిదురాల వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు పద్మశాలి కుల బంధువులు సన్మానం చేసి గౌరవించడం జరిగింధని వెంకటేష్ ఈ సంధర్బంగా అన్నారు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినట్లు వెంకటేశు సందర్భంగా మీడియాకు తెలియజేశారు

## వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు కోరిన వ్యవసాయ శాఖ

*మార్చి 26, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వ్యవసాయ శాఖలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వివిధ వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు వరంగల్ మండలం వ్యవసాయ అధికారి నేలకుర్తి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ( సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ ) 2024 2025 ద్వారా మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తు చేయు మహిళా రైతులు వారి పేరు మీద భూమి పట్టాదారు పాస్ బుక్ మరియు ట్రాక్టర్ పనిముట్ల కొరకు అయితే ట్రాక్టర్ ఆర్ సి ఆధార్ కార్డు జిరాక్స్ వ్యవసాయ మంత్రి కన్నా దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వార మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు. మహిళా రైతులలో సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు. మండలంలో సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ పథకంలో 202425 ఆర్థిక సంవత్సరానికి గాను, వరంగల్, ఖిలావరంగల్ మండలమునకు ఈ క్రింద తెలిపిన పనిముట్లకు 50 శాతం సబ్సిడీ మీద దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు.వరంగల్ మండలమునకు1) పవర్ స్ప్రేయర్లు మొత్తం 02( జనరల్ కేటగిరి 1, ఎస్టీ కేటగిరి 1)2) బ్యాటరీ స్ప్రేయర్లు: 02( జనరల్ 1 ఎస్టీ 1)3) రోటవేటర్స్ :02( జనరల్ 1, ఎస్సి 1)4) కల్టివేటర్లు/ ఎంబి ప్లవ్/డిస్క హారో :01( జనరల్ 1, )మొత్తం సబ్సిడీ విలువ. రూపాయలు. 1,34,700=00..ఖిలావరంగల్ మండలమునకు1) పవర్ స్ప్రేయర్లు మొత్తం 02( జనరల్ కేటగిరి 1, ఎస్టీ కేటగిరి 1)2) బ్యాటరీ స్ప్రేయర్లు: 02( జనరల్ 1 ఎస్టీ 1)3) రోటవేటర్స్ :02( జనరల్ 1, ఎస్సి 1)4) కల్టివేటర్లు/ ఎంబి ప్లవ్/డిస్క హారో :01( జనరల్ 1, )5)డ్రోన్ జనరల్ 1మొత్తం సబ్సిడీ విలువ. రూపాయలు. 6,34,700=00..దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ :28032025 అని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

## లక్ష్మినర్సింహ్మాస్వామి హుండి అదాయం లెక్కింపు

*మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలో ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయంలోబుధవారం హుండి లెక్కిపు కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాదాయశాఖ మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు పర్యవేక్షణలోహుండిలు లెక్కించగా మూడు నెలలకు గాను ఒకలక్షా7వేల 869ల అదాయం సమకూరినట్లు అలయ కార్యనిర్వాహణాధికారిణిబి.జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధిలో వరంగల్ జిల్లా నెంబర్ వన్‌సెర్ప్ స్త్రీ నిధి సిబ్బంది పనితీరు అభినందనీయం

### డిఆర్డిఓ కౌసల్యాదేవిని ప్రశంసించిన మంత్రి సీతక్క సీఈఓ దివ్య

*వరంగల్ కలెక్టరే మార్చ్ 26 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి వరంగల్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుటకు అత్యంత ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యా దేవిని పిఆర్ అండ్ ఆర్డి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. బుధవారం హైదరాబాద్ నిర్వహించిన స్త్రీ నిధి రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్యంగా పాల్గొని అత్యంత ప్రతిభను కనబడుచుటకు కృషిచేసిన జిల్లాల అధికారులకు, ప్రతినిధులకు ప్రతిభ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి రుణాల పంపిణీ, అప్పు తిరిగి చెల్లింపులలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచిన వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవిలతో పాటు సెర్ప్ స్త్రీ నిధి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... గ్రామీణ పేద మహిళలను ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి పరుచుటకు సెర్ప్ గ్రామైక్య సంఘాల ప్రతినిధులు సిబ్బందితో సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు నిదర్శనమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే మొట్టమొదటిసారిగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి దేవత రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మహాలక్ష్మి ౹ పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం తో పాటు గృహలక్ష్మి ౹ మహాలక్ష్మి ౹ పథకాలను అమలు చేసి మహిళా పక్షపాతి ప్రభుత్వంగా గుర్తింపు పొందాలని అన్నారు. ఈ అవార్డుల ప్రధనోత్సవ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్య రంగరాజన్. స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి లతోపాటు రాష్ట్రంలోని అధికారులు వివిధ జిల్లాల మండల సమైక్య ప్రతినిధులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ

### ఈనెల 30న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

రేషన్ షాప్ లలో మామిడి తోరణాలు,పూల దండలు కట్టి పండుగ వాతావరణం లో సన్నబియ్యం పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సన్న బియ్యం పంపిణి గురించి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఏప్రియల్ 1 నుండి ప్రతి రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి చేయాలని సూచించారు.సూర్యాపేట రైతులు పండించిన పంట మిల్లులో మర ఆడించి సన్నబియ్యం ను సూర్యాపేట పేదలకి పంపిణి చేయటం చాలా సంతోషంగా ఉందని గతంలో తినడానికి ఆహారం లేక ఇతర దేశాల నుండి అందరూ ధాన్యాలు దిగుమతి చేసుకున్నాం కానీ నేడు సూర్యాపేట జిల్లా నుండి 10 నుండి 15 రకాల సన్న దొడ్డు రకం వడ్లను పండించి ఇతర జిల్లాలకి, రాష్ట్రాలకి ఎగుమతి చేసే స్థాయి కి ఎదిగామని ఇది విప్లవాత్మక మార్పు అని కలెక్టర్ అన్నారు. డి ఎస్ ఓ రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ లు, డి టి లు, రేషన్ డీలర్ల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి సభకు విస్తృత ఏర్పాట్లు


### ఏర్పాట్ల పనుల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేస్తున్న జిల్లా ఎస్పీ నర్సింహా

### సిఎం బహిరంగ సభ స్థలి ఏర్పాట్లు ముమ్మరం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త*





హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గతరెండు రోజులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నర్సింహ, ఇతర అధికారులు సిఎం పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పనులు చురుగ్గా నిర వ్వహిస్తున్నారు. పట్టణంలో ఫణిగిరి గట్టుకు వెళ్లే రహదారిలో ఉన్న ఖాళీ స్థలంలో సిఎం



బహిరంగ సభను నిర్వహించేందుకు నిర్ణయించి ఇక్కడ అన్ని రకాల పనులనువివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేక పరిశీలనతో పనులు వేగవంతం చేస్తున్నారు. ఫణిగిరిగట్టు వద్ద హెలిపాడ్ ద్వారా సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు వచ్చే రహదారి మొత్తం చుట్టుపక్కల ఉన్న కంపచెట్లను తొలగించడంతోపాటు గుంతలను పూర్తిగా పూడ్చి రహదారిని ప్రయాణానికి అన్ని విధాలా అనుకూలంగా మారుస్తున్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పలుచోట్ల పార్కింగ్ ప్రదేశాలను ముందస్తుగాగుర్తించి వాహనాలను పార్కింగ్ చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బహిరంగ సభాస్థలి పూర్తిగా టిపర్ల ద్వారా మట్టిని తరలించి రెండు రోజులుగా చదును చేయించి బుధవారం రాత్రి నుంచి సభకు సంబంధించిన స్టేజీ,బారికేడ్లు, సభ మొత్తానికి లైటింగ్ పనులను ప్రారంభించారు. సభకు 2 లక్షల నుంచి 4లక్షల వరకు ప్రజలు వస్తారని అంచనా వేసి అందుకు తగ్గట్టుగా ఏరాప్టట్లు చేయడంలో అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సభాప్రాంగణంలో విఐపి గ్యాలరీతోపాటు ప్రెస్, స్థానిక అధికారుల గ్యాలరీ, సభకు వచ్చే పార్టీ నాయకుల, ప్రజలకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేయడంతోపాటు వేసవిలో సభకు వచ్చేవారు ఇబ్బంది పడకుండా పంచాయితీ సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా చల్లటి మజ్జిగ, మంచినీరు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వి.శ్రీనివాసులు,కె.సూర్యనారాయణ,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ,విద్యుత్‌డీఈ వెంకట కృష్ణయ్య,తహసిల్దార్లు నాగార్జున కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి,సిఐ జి.చరమందరాజు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,సంపత్‌రెడ్డి,ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, తదితర నాయకులు సిఎం పర్యటన ఏరాప్టట్ల పనులను పరిశీలనలో పాల్గొన్నారు.